Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

గురువారం, ఆగష్టు 21, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## కెసిఆర్ పిటిషన్‌పై హైకోర్టులో నేడు విచారణ



హైదరాబాద్:కాళేశ్వర ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన తప్పిదాలపై జస్టిస్ పిసి ఘో ష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ ప్రతిపక్ష నాయకుడు,మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావులు దా ఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు బుధవారం విచారణకు స్వీకరించింది. వీటిపై గురువారం విచార ణ జరుపనున్నట్టు కోర్టు ప్రకటించింది. కాళేశ్వ రం కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ, కేసీఆర్, హరీశ్‌రావు హైకోర్టును ఆశ్రయిస్తూ పిటిషన్లు దా ఖలు చేసిన విషయం తెలిసిందే. జస్టిస్ ఘోష్ క మిషన్ నివేదిక ఏకపక్షంగా, ప్రభుత్వానికి అనుకూలంగా తయారు చేశారని పిటిషన్లలో వారు ఆ రోపించారు.

# కీలక బిల్లులపై రచ్చ రచ్చ

### న్యాయస్థానాల్లో విచారణ జరగకుండానే, నేర నిరూపణ కాకుండానే పడగొడతారా?



- ప్రధాని, ముఖ్యమంత్రి, మంత్రుల తొలగింపు బిల్లులపై విపక్షాల ముప్పేట దాడి
- బిల్లు ప్రతులను చింపేసి అమిత్ షా పైకి విసిరేసిన విపక్ష సభ్యులు
- నేరారోపణలు ఎదుర్కొంటూ ఏకధాటిగా 30 రోజులు కస్టడీలో ఉంటే పదవుల నుంచి తొలగించే మూడు బిల్లుల రూపకల్పన
- బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్రం.. వెంటనే తీవ్ర ఆందోళనకు దిగిన విపక్ష పార్టీలు
- విపక్షపాలిత ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకే ఈ బిల్లులు తెచ్చారని మండిపాటు.. అధికార పార్టీ ఎంపీలతో వాగ్వాదం
- తీవ్ర గందరగోళం నడుమ బిల్లులను సంయుక్త పార్లమెంటరీ కమిటీకి సిఫార్సు చేసిన మోదీ సర్కార్

న్యూఢిల్లీ: నేరం రుజువుకాకపోయినా కేవలం నిందారోపణలు ఉన్నాయన్న సాకుతో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన విపక్షపాలిత ప్రభుత్వాలను పడగొడతారా? అంటూ పార్లమెంట్ సాక్షిగా మోదీ ప్రభుత్వంపై విపక్ష పార్టీలు ముప్పేటదాడి చేశాయి. విపక్షపాలిత రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరిచే కుట్రతో ఈ మూడు బిల్లులను రూపొందించారని విపక్ష సభ్యులు లోక్‌సభలో ధ్వజమెత్తారు. బిల్లులను తక్షణం ఉపసంహరించుకోవాలని నినాదాలతో హోరెత్తించారు. అయితే బిల్లులను సమర్థిస్తూ అధికార పార్టీ సభ్యులు సైతం దీటుగా స్పందించడంతో లోక్‌సభలో ఒక్కసారిగా మాటల మంటలు రాజుకున్నాయి. అధికార, విపక్ష సభ్యుల వాగ్వాదం మధ్య వివాదాస్పద మూడు బిల్లులను ప్రభుత్వం సంయుక్త పార్లమెంటరీ కమిటీకి సిఫార్సుచేసింది. తీవ్ర నేరారోపణలు ఎదుర్కొంటూ ఏకధాటిగా 30 రోజులుగా కస్టడీలో గడుపుతున్న ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్రమంత్రులను పదవి నుంచి తొలగించేందుకు ఉద్దేశించిన మూడు బిల్లులను లోక్‌సభలో కేంద్రం ప్రవేశపెట్టింది. వెనువెంటనే విపక్ష పార్టీలపాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూలదోసేందుకే మోదీ సర్కార్ ఇలా అత్యంత వివాదాస్పద మూడు బిల్లులను తీసుకొచ్చిందంటూ బుధవారం లోక్‌సభలో విపక్షపార్టీల ఎంపీలు తీవ్ర ఆందోళనకు దిగారు. ఒకదశలో బిల్లు ప్రతులను చింపేసి ఆ ముక్కలను హోంమంత్రి అమిత్‌షా వైపు విసిరేశారు. ఐదేళ్లు, అంతకంటే ఎక్కువ శిక్ష పడే తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటూ అరెస్టయి, కస్టడీలో ఏకధాటిగా 30 రోజులుగా ఉన్న సందర్భాల్లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులను పదవి నుంచి తొలగించేందుకు ఉద్దేశిస్తూ 'గవర్నమెంట్ ఆఫ్ యూనియన్ టెరిటరీస్(సవరణ)బిల్లు, 2025, రాజ్యాంగం(130వ సవరణ)బిల్లు, 2025,

(మిగతా 2వ పేజీలో)





# మూసీలో గోదావరిని పారిస్తాం

- ఎలివేటెడ్ కారిడార్లు, మెట్రోరైలును మూసీకి కనెక్ట్ చేస్తాం
- 2034లోగా ఫ్యూచర్ సిటీ పూర్తి చేస్తాం
- మధ్యతరగతి కోసం హైదరాబాద్‌లో రాజీవ్ స్వగృహ భవనాలు
- ఫైవ్‌స్టార్ హోటల్, అంతర్జాతీయస్థాయి సౌకర్యాలతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు
- ప్రభుత్వానికి రూపాయిఖర్చు లేకుండా భవనాల నిర్మాణం
- గచ్చిబౌలి ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం శంకుస్థాపనలో సిఎం

హైదరాబాద్ : మూసీ ప్రక్షాళన, భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం కొంతమందికి ఇష్టం లేదని, ఆనాడు హైటెక్ సిటీ నిర్మాణాన్ని కూడా కొంతమంది అవహేళన చే శారని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళనపై కూడా విమర్శలు చేస్తున్నారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలని సిఎం అన్నారు. ఓల్డ్‌సిటీని గోల్డ్‌సిటీగా మార్చాలంటే మూసీ ని ప్రక్షాళన చేయాల్సిందేనని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నగరం టోక్యో, న్యూయార్క్ లతో పోటీపడుతుందని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమెరికాలో మన ఐటీ నిపుణులు పనిచేయడం ఆపివేస్తే స్తంభించిపోతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చామని ఆయన పేర్కొన్నారు. రాబోయే పదేళ్లలో ఒన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. బుధవారం గచ్చిబౌలిలో జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం,

(మిగతా 2వ పేజీలో)



## అగ్ని 5 బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం విజయవంతం

## ఆ మరణాలకు బాధ్యులెవరు?



- కేంద్రమా? రాష్ట ప్రభుత్వమా?జీహెచ్ఎంసీనా?
- కేబుల్ దుర్ఘటనపైతీవ్రంగా స్పందించిన హైకోర్టు
- విద్యుత్ స్తంభాలపై కేబుళ్ల తొలగింపుపై సర్కార్‌కు నోటీసులు

## ఢిల్లీ సిఎం రేఖ గుప్తాపై దాడి





## మద్యం దుకాణాల దరఖాస్తు ఫీజు రూ.3 లక్షలు

### నూతన మద్యం పాలసీని ప్రకటించిన ప్రభుత్వం

- రూ.2 లక్షలుగా ఉన్న నాన్ రిఫండబుల్ ఫీజును మరో లక్ష పెంచిన సర్కార్
- వచ్చే డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు రెండేళ్ల కాలానికే లైసెన్స్
- దరఖాస్తుల రూపంలోనే రూ. 3,500 కోట్లపైన ఆదాయం లక్ష్యం

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం రాబోయే రెండేళ్లకు సంబంధించిన మద్యం పాలసీని ప్రకటించింది. గత పాలసీతో పోలిస్తే దుకాణాల దరఖాస్తు ఫీజును రూ. 2 లక్షల నుంచి రూ. 3 లక్షలకు పెంచడం మినహా పెద్దగా మార్పులేమీ లేవు. అయితే దరఖాస్తు ఫీజు పెంపు ద్వారానే కనీసం రూ. 3,500 కోట్లు ఆర్జించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. మద్యం దుకాణాల లైసెన్స్ కాలపరిమితిని మూడేళ్లకు పెంచాలని భావించినా, పలు సమీకరణాల దృష్ట్యా లైసెన్స్ కాల పరిమితిలో


(మిగతా 2వ పేజీలో)

# గోదావరి ఉగ్రరూపం

- భద్రాచలం వద్ద రెండో హెచ్చరిక జారీ..
- ఛత్తీస్‌గఢ్, ఎపి, ఒడిశాలకు నిలిచిపోయిన రాకపోకలు
- దుమ్ముగూడెం మండలంలో పలు గ్రామాల్లోకి చేరిన నీరు
- అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి: మంత్రులు

ఖమ్మం : భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చుతోంది. బుధవారం రాత్రి 10 గంటలకు 48 అడుగులకు నీరి చేరడంతో అధికారులు రెండో హెచ్చరికను జారీ చేశారు. దీంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. మంగళవారం రాత్రి నుంచి గోదావరి క్రమేపీ పెరుగుతున్న విష యం తెలిసిందే. బుధవారం ఉదయం 8.15 గంటలకు నీటి మట్టం 43 అడుగులకు చేరడంతో తొలి ప్రమాద హెచ్చరికను జారీచేశారు. అది గంట గంటకు పెరుగుతూ వస్తోంది. గురువారం ఉదయం గోదావరి నిలకడగా ఉండి ఉదయం 10 తరువాత గోదావరి క్రమేపీ తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. రాత్రి 9గంటలకు 1128400 క్యూసెక్కుల నీటి ప్రవాహం వద్ద కన్పించింది. భద్రాచలం దేవస్థానం కళ్యాణకట్ట వరకు

(మిగతా 2వ పేజీలో)





## యూరియా కొరతపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కాంగ్రెస్ అసమర్థ విధానాల వల్లే ఎరువుల కొరత
- ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా బీసీని ఎందుకు పెట్టలేదు?
- రేవంత్ ప్రతిపాదించిన వ్యక్తే అయితే వ్యతిరేకించాల్సిందే
- సెప్టెంబర్ 9లోపు యూరియా ఇప్పించే పార్టీకే మద్దతు

హైదరాబాద్: రాష్ట్రంలో ఏర్పడిన ఎరువుల కొరతపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్వేత పత్రం విడుదల చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి వచ్చిన ఎరువుల పరిమాణం, ఎంత పంపిణీ అయ్యిందీ, పక్కదారి పట్టిన ఎరువులపై ప్రజలకు వివరణ ఇవ్వాలని అన్నారు. బీఆర్ఎస్ నేతలు వారం రోజుల పాటు ఎరువుల పంపిణీ కేంద్రాల వద్దకు వెళ్లి, గతంలో కేసీఆర్ ప్రభుత్వం రైతులను ఆదుకున్న తీరును వివరించాలని ఆదేశించారు. తాము వ్యవసాయ శాఖ కార్యదర్శిని కలిసి ఎరువుల కొరతపై చర్చించడంతో పాటు పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై ఆరా తీస్తామని

(మిగతా 2వ పేజీలో)

# కీలక బిల్లులపై రచ్చ రచ్చ

జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ(సవరణ)బిల్లు, 2025'బిల్లులను అమిత్‌షా లోక్‌సభలో ప్రవేశపెట్టగానే గొడవ మొదలైంది.

**అమిత్, వేణుగోపాల్ మధ్య మాటల యుద్ధం**

బిల్లు ప్రవేశపెట్టగానే అమిత్‌షానుద్దేశిస్తూ కాంగ్రెస్ సీనియర్ సభ్యుడు కేసీ వేణుగోపాల్ మాటలతో విరుచుకుపడ్డారు. "రాజ్యాంగ మౌలికసూత్రాలను ఈ బిల్లులు ఉల్లంఘిస్తున్నాయి. 2010లో సోహ్రాబుద్దీన్ షేక్ నకిలీ ఎన్‌కౌంటర్ కేసులో ఆనాడు రాష్ట్ర హోం మంత్రిగా పదవి వెలగబెడుతూనే అమిత్‌షా అరెస్టయ్యారు. సీబీఐ అరెస్ట్‌తో మూడు నెలలు జైల్లోనే గడిపారు. మరి ఈ నైతికత ఆనాడు మీకు లేదా?"అని వేణుగోపాల్ సూటి ప్రశ్న వేశారు. దీనికి ఇతర సభ్యులు గొంతు కలిపారు. దీంతో అమిత్‌షా దీటుగా బదులిచ్చారు. "అదొక తప్పుడు కేసు. అయినాసరే అరెస్టయిన వెంటనే పదవికి త్యజించి నా నైతికతను నిరూపించుకున్నా. పదవికి రాజీనామా చేశా. కేసులో నిర్దోషిగా బయటపడేదాకా ఎలాంటి చట్టబద్ధ పదవిని చేపట్టలేదు"అని అన్నారు. మధ్యాహ్నం సభ రెండుగంటలకు మళ్లీ మొదలయ్యాక ఈ మూడు బిల్లులను సంయుక్త పార్లమెంట్ కమిటీకి సిఫార్సుచేస్తూ తీర్మానం చేసి మూజువాణి ఓటుతో ఆమోదించిన సందర్భంలో విపక్షసభ్యులు మళ్లీ లేచి నిలబడి నినాదాలుచేశారు. అప్పటికే ఈ మూడు బిల్లుల ప్రతులను కాంగ్రెస్ ఎంపీలు జ్యోతిమణి, ప్రణీత షిండే తోటి ఎంపీలకు పంచారు. తమ చేతికొచ్చిన బిల్లుల ప్రతులను తృణమూల్ కాంగ్రెస్ నేత కళ్యాణ్ బెనర్జీసహా పలువురు విపక్షసభ్యులు చింపేసి అమిత్‌షా వైపు విసిరేశారు. కొన్ని షా సీటు వద్ద పడ్డాయి. షా ముందున్న మైక్రోఫోన్‌ను లాగిపడేసేందుకు బెనర్జీ విఫలయత్నంచేశారు. దీంతో షాకు రక్షణగా కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజులు షా సీటు వద్దకు వచ్చి అడ్డుగా నిలబడ్డారు. వెల్‌లోకి దూసుకొచ్చిన టీఎంసీ మహిళానేత మహువా మొయిత్రాసహా విపక్షనేతల నినాదాలతో సభ మార్మోగింది. కొందరు బీజేపీ సభ్యులు సైతం వెల్‌లోకి దూసుకొచ్చి విపక్షసభ్యులతో వాగ్వాదానికి దిగారు. వీరిని



బీజేపీ సభ్యుడునిషికాంత్ దూబే వారించి తమతమ సీట్ల వద్దకు పంపించారు. వివాదాస్పద బిల్లులను ప్రవేశపెట్టడాన్ని తీవ్రంగా తప్పుబడుతూ ఎంఐఎ నేత అసదుద్దీన్ ఒవైసీ, కాంగ్రెస్ నేత మనీశ్ తివారీ, ఆర్ఎస్‌పీ నేత ఎన్‌కే ప్రేమచంద్రన్, కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్, ఎస్పీ నేత ధర్మేంద్ర యాదవ్ మాట్లాడారు. తర్వాత సభ మూడు గంటలకు మొదలయ్యాక అమిత్ షాకు రక్షణగా పార్లమెంట్ సెక్యూరిటీ సర్వీస్ నుంచి 12 మంది మార్షల్స్ వచ్చి పక్కనే నిలబడ్డారు. అయినాసరే విపక్షసభ్యులు బిల్లుల వ్యతిరేక నినాదాలను కొనసాగించారు. యావత్ ఘటనపై స్పీకర్ తీవ్రవిచారం వ్యక్తంచేశారు. ఇలాంటి ఉదంతాలు సభ గౌరవాన్ని తగ్గిస్తున్నాయని ఓం బిర్లా ఆవేదన వ్యక్తంచేశారు. ఎల్లవేళలా తెలుపురంగు టీ%-%షర్ట్ ధరించే లోక్‌సభలో విపక్షనేత రాహుల్‌గాంధీ మూడు బిల్లులను వ్యతిరేకిస్తూ అందుకు నిరసనగా నలుపురంగు టీ%-%షర్ట్ ధరించారు.

# మూసీలో గోదావరిని పారిస్తాం

ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబులతో కలిసి శంకుస్థాపన చేశారు.



**లివేటెడ్ కారిడార్లు, మెట్రోరైల్‌ను కూడా మూసీకి కనెక్టివిటీ చేస్తాం**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సమగ్ర అభివృద్ధి 2047 కోసం ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని ఆయన అన్నారు. హైదరాబాద్ పాతబస్తీ అది ఓల్డ్ సిటీ కాదని, ఒరిజినల్ సిటీ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళనతో ఓల్డ్ సిటీకి పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని, గోదావరి జలాలను తీసుకొచ్చి 365 రోజులు మూసీలో నీరు ఉండేలా రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేస్తామని సిఎం రేవంత్ తెలిపారు. గజం స్థలం దొరకనోళ్లు మూసీ మురికిలో ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మూసీని ప్రక్షాళన చేసి నైట్ మార్కెట్‌ను అభివృద్ధి చేస్తామని, మూసీ పరివాహక ప్రాంతంలో 24 గంటలు వ్యాపారం జరిగేలా చూస్తామని సిఎం హామీనిచ్చారు. దీంతోపాటు ఎలివేటెడ్ కారిడార్లు, మెట్రోరైల్‌ను కూడా మూసీకి కనెక్టివిటీ చేస్తామని ఆయన తెలిపారు.

**సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో మౌలిక వసతులు లేవు**

ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణంతో రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో నెలకొన్న ఇబ్బందులకు శాశ్వతంగా పరిష్కరించవచ్చని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ఔటర్ పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులన్నాయని అందులో నిలబడడానికి ప్లేస్ లేదని, కూర్చోవడానికి కుర్చీ లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లో ఐటీ అభివృద్ధి అంటున్నామని, దిగ్గజ కంపెనీలున్నాయని గొప్పలు చెబుతున్నామని, కానీ, ఇంత వరకు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో మౌలిక వసతులు లేవని ముఖ్యమంత్రి చెప్పారు. సంవత్సరానికి రూ.15 వేల కోట్ల ఆదాయం వచ్చే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన సూచించారు. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు వచ్చే వాళ్లు డబ్బులు చెల్లించి కూడా ఇబ్బంది పడుతున్నారని సిఎం పేర్కొన్నారు. వేల కోట్ల ఆదాయం ఇచ్చే వాళ్లు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు వస్తే కుర్చోవడానికి కుర్చీలేని పరిస్థితి ఉందని అందుకే ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు.

**ఫైవ్ స్టార్ హెూటల్, ఇంటర్నేషనల్ స్థాయి సౌకర్యాలతో నిర్మాణం**

మధ్యతరగతి ప్రజల కోసం నగరంలో రాజీవ్ స్వగృహ భవనాలను నిర్మించాలని నిర్ణయించామని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగాలంటే నగర అభివృద్ధితో పాటు నగర విస్తరణ జరగాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఇంటిగ్రేటెడ్ సబ్- రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణంతో రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చెప్పబోతున్నామని, ఆదాయాన్ని ఇచ్చే రిజిస్ట్రేషన్ కార్యాలయాల రూపురేఖలు మార్చే ప్రయత్నం చేస్తూ, అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించబోతున్నామని ఆయన తెలిపారు. ఫైవ్ స్టార్ హెూటల్, ఇంటర్నేషనల్ స్థాయి సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలు నిర్మిస్తామని, ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా ఈ కార్యాలయాలు నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు.

**దాదాపు 50 వేల చదరపు అడుగుల స్థలంలోనా.**

2 జూన్ 2026 రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి 11 ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణం పూర్తి చేయాలని మంత్రి పొంగులేటికి సూచిస్తున్నానని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2034 ప్రపంచమంతా హైదరాబాద్ నగరం వైపు చూస్తుందని, ఆ స్థాయిలో నగరాన్ని అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. నగర అభివృద్ధిని అడ్డుకునే వారు మనకు శత్రువులాంటివారని, దొంగల పని పట్టాల్సింది మీరేనని సిఎం పిలుపునిచ్చారు. జీహెచ్‌ఎంసీ పరిధిని కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని, పేదల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని, హైదరాబాద్‌ను విశ్వనగరంగా అభివృద్ధి చేసి ప్రపంచంలో మొదటి స్థానంలో కృషి చేస్తున్నామని, దాదాపు 50 వేల చదరపు అడుగుల స్థలంలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను అన్ని హంగులతో నిర్మించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని ఆయన తెలిపారు.

**రాజీవ్ గాంధీ చేసిన కృషి వల్లే ఐటీ రంగం అభివృద్ధి**

హైదరాబాద్ చారిత్రాత్మక నగరమని, అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ గుర్తింపు పొందడానికి ఆనాటి కూలీ కుతుబ్ షాహీ నుంచి ఈనాటి వరకు ఎంతోమంది కృషి చేశారని ఆయన అన్నారు. వారి కృషి వల్లే ప్రపంచ చిత్రపటంలో ఒక గొప్ప నగరంగా హైదరాబాద్‌కు కీర్తి ప్రతిష్టలు దక్కాయన్నారు. ఆనాడు రాజీవ్ గాంధీ చేసిన కృషి వల్లే దేశంలో ఐటీ రంగం అభివృద్ధి చెందిందని, తెలంగాణలోనూ హైటెక్ సిటీ అభివృద్ధికి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పునాది వేసిందని ఆయన తెలిపారు. ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిన కంపెనీలు ఇక్కడికి వచ్చాయంటే ఆనాటి ముఖ్యమంత్రుల దూరదృష్టే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్టాంప్స్, రిజిస్ట్రార్ స్పెషల్ సెక్రటరీ రాజీవ్ గాంధీ హన్మంతు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ఉన్నతాధికారులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతపై శ్వేతపత్రం విడుదల చేయాలి

తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువుల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని, పార్టీ తరఫున పోరాట కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. నందినగర్ నివాసంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు.

**రైతులు అధికారుల కాళ్ల మీద పడుతున్నారు**

'కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ విధానాలతో రైతులు ఎరువుల బస్తాల కోసం అధికారుల కాళ్ల మీద పడుతున్నారు. కేసీఆర్ పాలనలో ఆరు నెలల ముందే ఎరువుల కోసం ముందస్తు ప్రణాళిక తయారు చేయడం ద్వారా రైతులకు సకాలంలో అందేలా చూశాం. కానీ ప్రస్తుతం వానాకాలం సీజన్ నడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం సమీక్ష, సన్నద్ధత, ప్రణాళిక లేకుండా వ్యవహరిస్తోంది. రాష్ట్రాన్ని నడిపించే నాయకుడికి వ్యవసాయం మీద కనీస అవగాహన లేకపోవడంతోనే ఎరువుల పంపిణీలో ప్రభుత్వ యంత్రాంగం చేతులెత్తేసింది. కృత్రిమ కొరత, సోషల్ మీడియా దుష్ప్రచారం అంటూ సీఎం కాలయాపన చేస్తున్నాడు. కానీ కొన్నిచోట్ల కాంగ్రెస్ నాయకులే ఎరువులను బ్లాక్‌లో అమ్ముతున్నారన్న అనుమానాలు వస్తున్నాయి. దమ్ముంటే ముఖ్యమంత్రి, మంత్రులు ఎరువుల కొరతపై గ్రామాల్లోకి వెళ్లి రైతులతో మాట్లాడాలి..' అని కేటీఆర్ సవాల్ చేశారు. 'బీసీ సామాజికవర్గం మీద ప్రేమ కురిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఉప రాష్ట్రపతి పదవికి అభ్యర్థిగా అదే సామాజికవర్గానికి చెందిన వారిని ఎందుకు పోటీ చేయించడం లేదు?. కంచ ఐలయ్య లాంటి మేధావులను పోటీలో పెట్టొచ్చు కదా. ఉప రాష్ట్రపతి అభ్యర్థి.. తెలంగాణ ప్రజలను అరిగోస పెడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించిన వ్యక్తే అయితే కచ్చితంగా వ్యతిరేకించాలి అనేది నా వ్యక్తిగత అభిప్రాయం..' అని కేటీఆర్ చెప్పారు. "మార్వాడీ గో బ్యాక్' నినాదం శాంతిభద్రతల సమస్యగా మారకముందే ప్రభుత్వం స్పందించాలి. విశ్వనగరం హైదరాబాద్‌లో అన్ని ప్రాంతాలు, అన్ని మతాల వారు ఉన్నారు. పొట్ట కూటి కోసం వచ్చే వారితో తెలంగాణ ప్రజలకు పేచీ లేదు. పొట్ట కొట్టే వారిపైనే పోరాటం. ఇతర ప్రాంతాల నుంచి జీవనోపాధి కోసం వచ్చే వారు ఇక్కడి వారి సంస్కృతి, మనోభావాలను గౌరవించాలి..' అని కేటీఆర్ పేర్కొన్నారు.

**మేము ఏ కూటమిలోనూ భాగస్వాములం కాదు**

'బీఆర్ఎస్ సర్వ స్వతంత్ర పార్టీ. మాకు ఢిల్లీలో బాస్ ఎవరూ లేరు. ఢిల్లీ పార్టీలేవి మాకు బాసులు కాదు. తెలంగాణ ప్రజలే మాకు బాసులు. మేము ఎన్‌డీఏ కూటమిలో కానీ, ఇండియా కూటమిలో కానీ భాగస్వాములం కాదు. ఉప రాష్ట్రపతి ఎన్నిక విషయంలో ఇప్పటివరకు మమ్మల్ని ఏ కూటమీ సంప్రదించలేదు. మా పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో అంతర్గతంగా చర్చించి తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయం ప్రకటిస్తాం. సెప్టెంబర్ 9లోపు రాష్ట్ర రైతులకు యూరియా ఇప్పించే పార్టీ అభ్యర్థికి మద్దతు పలుకుతాం..' అని కేటీఆర్ తెలిపారు.

# మద్యం దుకాణాల దరఖాస్తు ఫీజు 3 లక్షలు

మార్పులు చేయలేదు. ఈ మేరకు బుధవారం వచ్చే రెండేళ్ల కోసం నూతన మద్యం విధానాన్ని ప్రకటిస్తూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎస్ఏఎం.రిజ్వి ఉత్తర్వులు జారీ చేశారు.

**లాటరీ పద్ధతిలోనే మద్యం దుకాణాలు**

- 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30వ తేదీ వరకు అమలయ్యే ఈ విధానం ప్రకారం.. గతంలో ఉన్నట్టుగానే లాటరీ పద్ధతి (డ్రా) ద్వారా దుకాణాలను కేటాయిస్తారు. అయితే మద్యం దుకాణాల నిర్వహణకు సంబంధించిన వార్షిక ఫీజు (రిటైల్ షాప్ ఎక్సైజ్ ట్యాక్స్%-%ఆర్‌సెట్) లో ఎలాంటి మార్పు చేయలేదు.
- 5 వేల జనాభాలోపు ఉన్న మద్యం దుకాణానికి రూ.50 లక్షలుగా ఉన్న 'ఆర్‌సెట్'ను 2011 జనాభా లెక్కలకు అనుగుణంగా ఆరు స్లాబులు కేటాయించారు.
- 5 వేల నుంచి 50 వేల జనాభా గల దుకాణాలకు రూ. 55 లక్షలు, రూ. 50 వేల నుంచి లక్ష జనాభా వరకు రూ. 60 లక్షలు, లక్ష నుంచి 5 లక్షల వరకు రూ. 65 లక్షలు, 5 లక్షల నుంచి 20 లక్షల వరకు రూ. 85 లక్షలు రిటైల్ షాప్ ఎక్సైజ్ ట్యాక్స్‌గా నిర్ణయించారు.
- 20 లక్షలకుపైగా జనాభా ఉన్న నగరాలకు ఎక్సైజ్ ట్యాక్స్‌ను రూ.1.10కోట్లుగా వసూలు చేస్తారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని దుకాణాలతోపాటు జీహెచ్‌ఎంసీకి ఆనుకొని ఉన్న 5 కిలోమీటర్ల పరిధివరకు కూడా ఇదే స్లాబ్ వర్తిస్తుంది.
- మునిసిపాలిటీలకు 2 కిలోమీటర్ల వరకు ఆయా మునిసి పాలిటీల్లో అమలయ్యే 'ఆర్‌సెట్'స్లాబ్ వర్తిస్తుందని ప్రభు త్వం తెలిపింది. వార్షిక ఎక్సైజ్ ట్యాక్స్‌ను లైసెన్స్‌దారులు ఆరు విడతలుగా చెల్లించాలి. మొత్తం ఫీజులో 25 శాతాన్ని బ్యాంకు గ్యారంటీ కింద 25 నెలలకు ఇవ్వాలి. వార్షిక పన్ను కన్నా పది రెట్లు ఎక్కువగా మద్యం విక్రయాలు జరిపితే 10 శాతం టర్నోవర్ ట్యాక్స్ వసూలు చేస్తారు.

**అవే రిజర్వేషన్లు**

గౌడ సామాజిక వర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లను దుకాణాల కేటాయింపులో గతంలోనే మాదిరిగానే అమలు చేస్తారు. మద్యం దుకాణాలకు అనుబంధంగా వాకిన్ స్టోర్స్‌ను ఏర్పాటు చేసుకోవచ్చు. దీనికి ఫీజు ను రూ. 5లక్షలుగా నిర్ణయించారు. ఈ స్టోర్స్‌లో గ్లాసులు, వాటర్ బాటిళ్లు, ఐస్, తినుబండారాలను విక్రయిస్తారు. ఇవి కాకుండా వైన్‌షాపునకు అదనంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసే ఒక్కో షాపుపై సంవత్సరానికి రూ.5 లక్షల ప్రత్యేక రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ (ఎస్ఆర్ఈటీ) చెల్లించాల్సి ఉంటుంది.



## అగ్ని 5 బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం విజయవంతం

భారతదేశం బుధవారం అగ్ని 5 ఇంటర్మీడియట్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. ఇది భారత వ్యూహాత్మక సైనిక సామర్థ్యానికి అద్దం పడుతోంది. ఒడిశాలోని చాందీపూర్ లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి సమర్థవంతంగా అగ్ని 5 క్షిపణి పరీక్ష అన్ని సాంకేతిక, కార్యాచరణ లక్ష్యాలను అందుకున్నామని ధృవీకరించిందని రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది. గతంలో 2024 మార్చి 11న ఇదే పరీక్షా కేంద్రం నుంచి అగ్ని 5ని చివరిసారిగా పరీక్షించిందని ఈ పరీక్షలో భాగంగా డిఆర్ డిఓ మల్టిపుల్ ఇండి పెండెంట్ రీ %-% ఎంట్రీ వెయికల్ ( ఎంఐఆర్ వి) సాంకేతికను ఉపయోగించి విజయవంతంగా పరీక్షను నిర్వహించిందని రక్షణ వర్గాలు తెలిపాయి. భారతదేశం తొలిసారిగా ఏప్రిల్ 19, 2012న చాందీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుండి అగ్ని 5 క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది, హిందూ మహాసముద్రంలో నిర్దేశించిన స్థలమే లక్ష్యంగా ప్రయోగించింది. క్షిపణి 5 వేల కిలోమీటర్ల కంటే ఎక్కువ ప్రయాణించి, గరిష్టంగా ఆరు కిలోమీటర్ల ఎత్తుకు చేరుకుంది.

## ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై దాడి

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై దాడి జరిగింది. బుధవారం ఢిల్లీ నగరంలో సివిల్ లైన్స్‌లోని తన అధికారిక నివాసంలో 'జన్ సున్వై' కార్యక్రమంలో సిఎం రేఖ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఓ 35 ఏళ్ల ఓ వ్యక్తి వినతిపత్రం ఇస్తూ ఆమెపై దాడి చేశాడు. సిఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆమె చెంప మీద కొట్టినట్లు తెలుస్తోంది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు.. దాడి చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. సిఎం గుప్తాపై జరిగిన దాడి ఘటనను ఢిల్లీ బిజెపి చీఫ్ వీరేంద్ర సచ్‌దేవా తీవ్రంగా ఖండించారు. అలాగే, ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ దేవేందర్ యాదవ్ కూడా ఈ దాడిని ఖండిస్తూ.. ఈ సంఘటన దురదృష్టకరమని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితిపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రాజధానిలో ముఖ్యమంత్రే సురక్షితంగా లేకుంటే.. సామాన్యుడు ఎలా సురక్షితంగా ఉంటాడని దేవేందర్ యాదవ్ ప్రశ్నించారు.

## ఆ మరణాలకు బాధ్యులెవరు?

### కేంద్రమా? రాష్ట్ర ప్రభుత్వమా?జీహెచ్‌ఎంసీనా?

### కేబుల్ దుర్ఘటనపైతీవ్రంగా స్పందించిన హైకోర్టు

### విద్యుత్ స్తంభాలపై కేబుళ్ల తొలగింపుపై సర్కార్‌కు నోటీసులు

హైదరాబాద్: 'కేబుల్ వైర్ల కారణంగా ప్రజల ప్రాణాలు పోతున్నాయి. దీనికి బాధ్యులెవరో చెప్పండి? ఒకరు కాదు ఇద్దరు కాదు.. ఐదుగురు అన్యాయంగా దుర్మరణం చెందారు. అందుకు బాధ్యులు కేంద్రమా? రాష్ట్రమా? జీహెచ్‌ఎంసీనా? కేబుల్ ఆపరేటర్లా? ఎవరికి వారు మాకు సంబంధం లేదని చెప్పడం దుర్మార్గం. కేబుళ్ల పునరుద్ధరణ సమస్యే కాదు'అని హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుల్ వైర్ల తొలగింపుపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. హైదరాబాద్‌లోని రామంతాపూర్‌లో శ్రీకృష్ణుడి శోభాయాత్రలో విద్యుదాఘాతంతో ఐదుగురు మృతి చెందిన విషయం విదితమే. పాతబస్తీలో మరో నలుగురు మృతిచెందారు. ఈ నేపథ్యంలో విద్యుత్ స్తంభాలపై ప్రమాదకరంగా ఉన్న కేబుల్ వైర్లను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ భారతి ఎయిర్ టెల్ బుధవారం లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ఎస్.రవి వాదనలు వినిపిస్తూ.. కేబుల్ వైర్ల ఏర్పాటు కోసం ముందుగా అన్ని అనుమ తులు తీసుకుని.. రూ.21 కోట్లు చెల్లించా మని తెలిపారు. ప్రభుత్వం తొలగించాలని నిర్ణయం తీసుకుంటే ముందుగా నోటీసులు ఇవ్వాలని, కానీ నోటీసులివ్వకుండా కేబుళ్లను కట్ చేయడం సరికాదని వాదించారు. గృహాలకు కేబుల్ తీసుకున్న వారు కూడా విద్యుత్ స్తంభాలను వినియోగించుకుంటున్నారని, అందుకు తమను బాధ్యులను చేయడం తగదని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో ఇంటర్నెట్ సేవలు అందక డాక్టర్లు, న్యాయవాదులు, ఐటీ ఉద్యోగులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. టీజీఎస్పీడీసీఎల్, ప్రభుత్వం తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. సమస్య వచ్చినప్పుడల్లా ఇలా పిటిషన్లు వేస్తున్నారని అన్నారు. గతంలో ఇలాగే పిటిషన్ వేసి ఉపసంహరించుకున్నారని గుర్తుచేశారు. విద్యుత్ స్తంభాలపై పరిమితికి మించి కేబుళ్ల ఏర్పాటు చేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ఈ దశలో తాము ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని తేల్చిచెప్పారు. వైర్ల తొలగింపుపై లిఖితపూర్వక వాదనలు సమర్పించాలని ఆదేశిస్తూ.. విచారణ వాయిదా వేశారు. అప్పటివరకు వైర్లను తొలగించకుండా చర్యలు తీసుకోవాలని టీజీఎస్పీడీసీఎల్‌కు సూచించారు.

## గోదావరి ఉగ్రరూపం

వరద చేరుకుంది. దుమ్ముగూడెం మండలం, తురుబాక రోడ్డుపైకి నీళ్ళు వచ్చాయి. చర్ల, వెంకటాపురం, వాజేడు, దుమ్ముగూడెం మండలాలకు రాకపోకలకు నిలిచిపోయాయి. కూనవరం రోడ్డుపైకి నీళ్లు రావడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాకపోకలు స్తంభించిపోయాయి. ఎపితో పాటు ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాద్రి జిల్లా కలెక్టర్, ఎస్పి దుమ్ముగూడెం మండలం, తూరుబాక వద్ద రహదారిపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జ్ పాయింట్‌ను తనిఖీ చేసి, ఒకవేళ గోదావరి ఉద్ధృతి మరింతగా పెరిగినట్లయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రాచలం పట్టణవాసులతో పాటు పరిసర లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలివెళ్లే విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. గోదావరి నదిలో నీటి మట్టం పెరుగుతుండడంతో అధికార యంత్రాగం అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లా కలెక్టర్‌తో పాటు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితులలో సహాయక బృందాలు సిద్ధంగా ఉండాలని, గ్రామ స్థాయిలో పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎగువ నుంచి వరద ఉద్ధృతితో భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక దిశగా గోదావరి వరద ప్రవాహం ఉండటంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. భద్రాచలం రామాలయం వద్ద కరకట్ట స్లూయిస్ లీకేజీలు లేకుండా సుభాస్‌నగర్ కాలనీ వైపు వరద నీరు భద్రాచలం పట్టణంలోకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, గత వరదల అనుభవాలు దృష్టిలో పెట్టుకుని ఇరిగేషన్ రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. ఈమేరకు ఆయన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఎస్పి రోహిత్ రాజుతో ఫోన్‌లో మాట్లాడారు.

# భారత దేశాన్ని టెక్నాలజీలో పరుగులు పెట్టించిన మహనీయుడు రాజీవ్ గాంధీ

**సాంకేతిక విప్లవానికి ఆద్యుడు, దేశం కోసం ప్రాణాలు విడిచిన మహనీయుడు రాజీవ్ గాంధీ : నీలం మధు ముదిరాజ్..**

**చిట్కుల్ లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు..**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : భారత దేశాన్ని టెక్నాలజీలో పరుగులు పెట్టించి కొత్త సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టి కమ్యూనికేషన్ రంగంలో నూతన సంస్కరణలు తెచ్చిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి దక్కుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.

బుధవారం రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ భారతదేశంలో కంప్యూటర్ విప్లవానికి బీజంపోసింది రాజీవ్ గాంధీ అని అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీపడుతూ కంప్యూటర్ యుగానికి పెద్దపీట వేసి భారీ సంస్కరణలు తీసుకొని వచ్చి సాంకేతిక విప్లవాన్ని అభివృద్ధి దిశగా నడిపించారని కొనియాడారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అభివృద్ధి కోసం వివిధ రంగాలలోనీ టెలి కమ్యూనికేషన్ కంప్యూటర్ల ఉత్పత్తులపై ట్యాక్స్ లు తగ్గించి ఆ రంగాన్ని ప్రోత్సహించాడని తెలిపారు. ఆ సంస్కరణలతోనే ప్రస్తుతం దేశం టెక్నాలజీలో ముందుకు దూసుకుపోతుందని వివరించారు. దేశాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపించే ప్రయత్నంలో దేశం కోసం ప్రాణాలర్పించిన ఘనత ఆ మహనీయుడి సొంతమన్నారు. భారత దేశ అభివృద్ధికి ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఆ మహానుభావుడిని ఆదర్శంగా తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణని ప్రపంచంలో అభివృద్ధి లో మేటిగా నిలిపేందుకు కృషి చేస్తున్నాడన్నారు.



## స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఆగస్టు 20(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి తన నివాసం వద్ద నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు..

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. యువత భవిష్యత్తే దేశ భవిష్యత్తు అని సాంకేతిక, విద్య, వైద్య రంగాలలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని తెలిపారు.. అణగారిన బతుకుల్లో నింపి, ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బతికిన ఆధునిక భారత నిర్మాత రాజీవ్ గాంధీ అని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గోన్నారు.



## పటాన్‌చెరు నియోజకవర్గంలో రూ.3.77 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కాట శ్రీనివాస్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన 7 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన 3,77,500 విలువైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనారోగ్యం లేదా అత్యవసర పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో దోహదం చేస్తుంది. నియోజకవర్గంలోని ప్రతి అర్హుడైన దరఖాస్తుదారునికి సమయానికి సహాయం అందేలా కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు. లబ్ధిదారులు మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఈ సహాయాన్ని అందించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే కాట శ్రీనివాస్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రుణాలపేరుతో ఇంటిని రాయించుకుని మోసం చేసిన వ్యక్తి అరెస్ట్



సికింద్రాబాద్, ఆగస్ట్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): రుణాల పేరుతో ఇంటిని రాయించుకొని, ఆ ఇంటిపై మూడు కోట్ల వరకు రుణం తీసుకొని మోసం చేసి పరారైన వ్యక్తిని పట్టుకొని అరెస్టు చేసిన ఘటన దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. దోమలగూడ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. నైనావత్ యుగంధర్ 33సం. ఈదుల చెరువు ఖమ్మం వాస్తవ్యుడు వడ్డీ పై రుణాలు ఇప్పిస్తానని తెలిపి ఇద్దరు వ్యక్తులు నుండి 1.పవన్ కవడిగూడ 2. వాన్ హ్యంగ్ క్యూ అశోక్ నగర్ లో నివసించే వారి ని నమ్మించి వారికి కొంత డబ్బు 50 నుండి 80 లక్షల వరకు చెల్లించి కోట్ల విలువగల ప్రాపర్టీని (ఇంటిని) తన పేరుపై చేయించుకున్నాడని, ఆ ఇంటిని బ్యాంకులో పెట్టి 2- 3 కోట్ల వరకు రుణం తీసుకొని గత మూడు సంవత్సరాలుగా పరారీ లో తిరుగుతున్నాడని, బాధితులు దోమలగూడ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు గాంధీనగర్ ఏసిపి యాదగిరి, దోమల్ గూడ ఎస్హెచ్ఓ శ్రీనివాసరెడ్డి లు విచారణ చేపట్టి నిందితుని పై రెండు కేసులు నమోదైనట్లు గా గుర్తించి నిందితున్ని పట్టుకోవడానికి ఒక స్పెషల్ టీం ను ఏర్పాటు చేశామన్నారు. స్పెషల్ టీం పోలీసులు నిందితున్ని ఆచూకీ కనుక్కొని పట్టుకున్నారన్నారు. నిందితుడి వద్ద నుండి ఒక ఐ20 కారు, రెండు లాప్టాప్ లు, మూడు మొబైల్ ఫోన్లో స్వాధీనం చేసుకొని నిందితుడు నునావత్ యుగేందర్ ను రిమాండ్ కు తరలించామన్నారు. నునావత్ యుగంధర్ బాధితులు మరేక్కడైనా ఉండి ఉంటే దోమలు గూడ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

## రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**నారి మహిళా ఆరోగ్య సంకల్పం ప్రియదర్శిని ఉడాన్ సానిటరీ వప్కిన్స్ మరియు పండ్లు పంపిణీ కార్యక్రమం పుస్తకాల కవిత**



జూబ్లీహిల్స్ 20 ఆగస్ట్( వాయిస్ టుడే): ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అలకలాంబ మరియు తెలంగాణ ప్రెసిడెంట్ మొగిలి సునీత రావు ఆదేశాల మేరకు భారతరత్న మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సికింద్రాబాద్ జిల్లా జూబ్లీ హిల్స్ కానిస్టిట్యుయన్సీ వెంగళరావు నగర్ డివిజన్ గవర్నమెంట్ హై స్కూల్ లో నారి మహిళా ఆరోగ్య సంకల్పం ప్రియదర్శిని ఉడాన్ (సానిటరీ నాప్కిన్స్) సికింద్రాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ పుస్తకాల కవిత అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. బాలికల అందరికీ నాప్కిన్స్, కేక్స్ మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. బాలికలను ఉద్దేశించి పుస్తకాల కవిత మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం బాలిక రక్షణ దృష్ట్యా మహిళా కాంగ్రెస్ ఉచితంగా శానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేయడం జరిగిందిలి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మహిళలు పిల్లలు సురక్షితంగా ఉండటం క్యాన్సర్ మరియు రిప్రొడక్టివ్ సమస్యలను నివారించడం అని కవిత తెలిపారు.రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా భారతదేశంలో సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పునాదులు వేసిన శ్రీ రాజీవ్ గాంధీ గారు కంప్యూటర్ మరియు టెలికాం విప్లవాలకు నాంది పలికినారు వీటి ద్వారా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందింది.పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేశారు ఓటు హక్కు వేసే వయస్సును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వరకు తగ్గించారు మరియు జవహర్ రోజ్ యోజన వంటి పథకాల ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ గారు. పల్లెకు పట్టం కట్టి దేశాన్ని టెక్నాలజీ వైపు నడిపించి ఐటీ రంగంలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలపడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన యువతకు స్ఫూర్తి దాత భారతరత్న శ్రీ రాజీవ్ గాంధీ గారు పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా గ్రామస్థాయి పాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించారని ఆయన స్ఫూర్తితో యువత ముందుకు వెళ్లాలని కవిత సూచించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీ హిల్స్ కానిస్టిటియన్సీ ప్రెసిడెంట్ జ్యోతి, డివిజన్ ప్రెసిడెంట్ బెజ్జం రాణి, జిల్లా కమిటీ మెంబర్స్, కానిస్టిట్యుయన్సీ ప్రెసిడెంట్లు. బ్లాక్ ప్రెసిడెంట్స్. డివిజన్ ప్రెసిడెంట్స్ బూత్ కమిటీ మెంబర్స్ మొదలగువారు పాల్గొన్నారు.



## సుభాష్ చంద్రబోస్ నగర్‌లో పాదయాత్ర చేసిన గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్ ఆగస్టు20(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో గాజులరామారం డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్ లో పాదయాత్ర చేసిన లిబిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి లి ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, రెహమాన్ ,విశ్వనాథ్, రాజు, నవీన్ ,సాగర ,శినివాస్, నరసింహ చారి ,కృష్ణ గౌడ్, విష్ణు గౌడ్, నర్సింలు, స్వామి ఖాజా ,రాజు ,హనిఫా, ప్రభాకర్ , పార్వతీ, మనెమ్మ, సులోచన, శ్రీనివాస్, బాబీ బస్తీ వాసులు తదితర నాయకులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నా కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఆగస్టు 20( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం) 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని ఒక్షిత్ హిల్స్ వ్యూ కాలనీ రోడ్‌లో పాదచారులకు ఇబ్బంది పడుతున్నామని గత నేల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించి విన్నపించగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్డు కొరకు రూ.55 లక్షల రూపాయలు మంజూరు చేయించి సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, అమీర్, అఫ్జల్, నరేష్, సోమిరెడ్డి, నాయుడు, విజయ్, కుమార్, అరుణ, సురేందర్ మరియు భారీ సంఖ్యలో కాలిని వాసులు పాల్గొన్నారు.

# రాయడం.. స్పష్టత, సహనంతో కూడిన ప్రక్రియ

**గీతం మూడు రోజుల అకడమిక్ రైటింగ్ వర్క్ షాప్ ప్రారంభోత్సవంలో వక్తలు**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : రాయడం అనేది స్పష్టత, సహనంతో కూడిన ప్రక్రియ అని, బలమైన రచనా నైపుణ్యాలు మానవీయ శాస్త్రాలలోనే కాకుండా నిర్వహణ (మేనేజ్మెంట్)లో కూడా చాలా ముఖ్యమైనవని వక్తలు అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని ఆంగ్ల, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో 'ఆలోచనల నుంచి ప్రభావం వరకు' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల కార్యశాలను బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. పరిశోధన, వృత్తిపరమైన కమ్యూనికేషన్లో రాణించడానికి కీలకమైన, నిర్మాణాత్మక, ప్రభావవంతమైన రచనలో విద్యార్థులను అవసరమైన నైపుణ్యాలతో సన్నద్ధం చేసే లక్ష్యంతో దీనిని రూపొందించారు.

గ్లాస్గో విశ్వవిద్యాలయానికి చెందిన సామాజిక శాస్త్రవేత్త డాక్టర్ మితాజా చక్రవర్తిబీ అజీమ్ ప్రేమ్ జీ వర్సిటీకి చెందిన మానవ శాస్త్రవేత్త డాక్టర్ శ్వేతా రాణిబీ గీతం బెంగళూరుకు చెందిన భాషావేత్త డాక్టర్ నూపూర్ ఆషర్ తదితరులు ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తలుగా, విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ముఖాముఖి ద్వారా ఇందులో పాల్గొనేవారు విమర్శనాత్మక పఠనం, ధ్వని వాదనలను వినిపించడం, పొందికగా రాయడంలో నైపుణ్యం సాధిస్తున్నారు. అంతేగాక, నోట్సు రాసుకునే పద్ధతులను మెరుగుపరచడం, రచన యొక్క ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకోవడంపై కూడా దృష్టి పెడుతున్నారు. ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ ఈ కార్యశాల ఉద్దేశ్యాన్ని వివరిస్తూ, మనం ఎందుకు, ఎలా వ్రాస్తాము, అందులో ఎదుర్కొంటున్న సవాళ్లు, రచనను రూపొందించే సమస్యలపై విద్యార్థులు ఆలోచించాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జీఎస్ హెచ్ఎస్ ఇన్-ఛార్జ్ డైరెక్టర్ డాక్టర్ టి.శామ్యూల్, మనం ఎలా చదువుతాము, ఎలా ఆలోచిస్తాము అనేదాని గురించి ఈ కార్యశాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా మాట్లాడుతూ, నేటి విద్యార్థులు తమ రచనలను మెరుగుపరుచుకోవడానికి చాట్ జీపీటీ వంటి కృత్రిమ మేధస్సు (ఏఐ) సాధనాలపై ఆధారపడుతున్నారని, కానీ నిజమైన పరీక్ష వారు నిజంగా ఎంత అర్థం చేసుకుంటారు, స్వయంగా వ్యక్తీకరించే దానిపై ఆధారపడి ఉంటుందన్నారు. ఆ వ్యక్తిగత నైపుణ్యాలకు పదును పెట్టడానికే ఈ కార్యశాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోతాహర్ రెజా విద్యా రచన యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యా రచన నిర్మాణం, స్పష్టతతో రాయడం సులభం కాదని, అయినప్పటికీ ఇది విద్యార్థులు, అధ్యాపకులు ఇద్దరికీ ఎంతో అవసరమని, ఇటువంటి చొరవలు విద్యా దృఢత్వాన్ని పెంపొందించడంలో సహాయపడతాయని అన్నారు.

కార్యక్రమ నిర్వాహకులలో ఒకరైన డాక్టర్ అమిత్ కుమార్ వక్తలను పరిచయం చేయగా, డాక్టర్ దేబద్రిత్తా చక్రవర్తి ఈ కార్యశాలను సజావుగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు. కాగా, మొదటి ఏడాది యూజీ, పీజీ విద్యార్థులతో పాటు స్కూల్ ఆఫ్ బిజినెస్, సైన్స్ రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు కూడా ఇందులో చురుకుగా పాల్గొంటున్నారు.



## కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా పోస్ట్ పొందిన సందర్బంగా మహమ్మద్ మక్బూల్ (ఇబ్రహీం)కు సన్మానం

జూబ్లీహిల్స్ 20 ఆగస్ట్( వాయిస్ టుడే) వెంగల్ రావు నగర్ డివిజన్ జవహర్ నగర్ లో సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గా పోస్ట్ పొందిన సందర్భంగా మహమ్మద్ మక్బూల్ (ఇబ్రహీం)ను సన్మాన కార్యక్రమం నిర్వహించిన..

సయ్యద్ అబ్బాస్ టీ పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ..మెహమ్మద్ అజామ్ డివిజన్ మైనారిటీ ప్రెసిడెంట్.. సంతోష్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ డివిజన్... సమీర్ ఖాన్.. మైనారిటీ జనరల్ సెక్రటరీ.. అహ్మద్.. టాక్సిన్.. ఇతరులు పాల్గున్నారు..



## వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు: భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని నీటిపారుదల శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని.. ఎప్పటికప్పుడు చెరువుల పరిస్థితిని తెలుసుకుంటూ. ఇందుకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా చెరువుల పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం 390 చెరువులు ఉండగా..80 చెరువులు అలుగులు పారుతున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని వర్షాలు కురియనున్న నేపథ్యంలో చెరువు కట్టల పటిష్టతను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సూచించారు. అకస్మాత్తుగా చెరువు కట్టలు తెగిపోయే పరిస్థితులు ఏర్పడితే వెంటనే మూసివేసేలా సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలన్నారు. రెవెన్యూ,. పంచాయతి రాజ్, మున్సిపల్, పోలీస్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని కోరారు. అతి త్వరలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఈఈ భీమ్, డి ఈ రామస్వామి. ఏఈ లు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ ఈదమ్మ పోచమ్మ దేవాలయంలో ఘనంగా శంకు పూజ

రాజేంద్రనగర్ ఆగస్టు 20(వాయిస్ టుడే..) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి బుద్వేల్ గ్రామంలో కొలువై ఉన్న అతి పురాతనమైన శ్రీశ్రీశ్రీ ఈదమ్మ,పోచమ్మ, దేవాలయంలో శంకు పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.అమ్మవార్ల దేవాలయ నిర్మాణానికి సంబంధించిన శంకు పూజ కార్యక్రమాలు బుధవారం, వేద పండితులు శ్రీశ్రీశ్రీ రేవల్ల రాజుశర్మ నిర్వహించారు.ఈ మహొత్తర కార్యక్రమానికి వెసేల్ల గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత శివానంద్ రెడ్డి,దయానంద్, మైలార్దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ ప్రతినిది జయప్రకాష్,మాజీ కౌన్సిలర్ డేవిడ్ దయానంద్,అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు జీ.బాబురావు రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నేతలు లలిత్ వర్రీ,రగడంపల్లి శ్రవణ్,పెండ్యాల శ్రీధర్,రజినీకాంత్ గౌడ్,దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామస్థులు చుట్టుపక్కల కాలనీలు బస్తీల వాసులు,పేద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శంకు పూజ అనంతరం మహిళలు మంగళ హరతులు పట్టారు. అనంతరం దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.



## భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సంబరాలు

జూబ్లీహిల్స్ 20 ఆగస్ట్( వాయిస్ టుడే): ఎర్రగడ్డ డివిజన్. ఏ జి కాలనీ చౌరస్తాలో భారత రత్న, మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా, వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . దేశానికి వారు అందించిన సేవలను, ముఖ్యంగా టెలికాం మరియు ఐటీ రంగాలలో ఆయన తెచ్చిన విప్లవాత్మక మార్పులను స్మరించుకున్నాము. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. అంజన్ కుమార్ యాదవ్ హాజరై, కేక్ కట్ చేసి తమ సందేశాన్ని అందించారు. ఈకార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రక్తదాన కార్యక్రమం

### తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్.. 20 ఆగస్ట్ (వాయిస్ టుడే) గాంధీ భవన్లో : స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి పురస్కరించుకొని ఎన్ ఎస్ యు ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు స్వామి మరియు వారి యొక్క 50 మంది గాంధీభవన్లో బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వరంలో నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ , మైనారిటీ చైర్మన్ ఫహీం ఖురేషి , టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ గాలి అనిల్ కుమార్ మరియు ఇతర సీనియర్ నాయకులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.

# అన్ని వ్యాపారాలు మార్వాడిలే చేస్తున్నారు

### - ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా.పిడమర్తి రవి

### - తెలంగాణ బచావో మూమెంట్(టిబిఎం) ప్రారంభం




బషీర్ బాగ్ :ఆగస్టు 20 ( వాయిస్ టుడే ): చికెన్, మటన్ వ్యాపారాలు తప్ప అన్ని వ్యాపారాలను మార్వాడిలే చేస్తున్నారని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా.పిడమర్తి రవి అన్నారు. నిరుద్యోగులు ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి కోసం మన వ్యాపారాలు మనకే ఉండాలన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో బుధవారం బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో ఉత్తరాది కల్తీ వ్యాపారాలకు వ్యతిరేకంగా 'తెలంగాణ బచావో మూమెంట్'(టిబిఎం) 'మన రాష్ట్రం మన దుకాణం'ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ మనదేనని, ఎవరూ వచ్చిన వెళ్ళగోట్టాలన్నారు. వారు విక్రయించే వస్తువులను బాయికాట్ చేయాలని, వారి ఇళ్ళలో ఎవరూ పని చేయరాదని సూచించారు. మార్వాడిలు గంజాయి, హెరాయిన్, మారణాయుధాలను విక్రయిస్తున్నారని, ప్రతి నెల రెండు వందల కోట్ల రూపాయలను గుజరాజ్, రాజస్తాన్ కు తరలిస్తున్నారని ఆరోపించారు. మార్వాడిలను ఎక్కడి వారిని అక్కడే ఎదుర్కొనాలని, ఈ ఉద్యమంలో తెలంగాణ ప్రజలు క్రియాశీలకంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గుజరాత్, రాజస్థాన్ ల వారికి మద్దతు ఇస్తూ, సమాజంపైన అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, ఆయన వ్యాఖ్యలన్ని అబ్ధాలేనని ఆరోపించారు. ఈ ఉద్యమంతో పార్టీలకు ఏలాంటి సంబంధం లేదన్నారు. లోకల్ వ్యాపారాలు స్థానికులే చేసుకోవాలని, నాన్ లోకలు అవకాశం కల్పించరాదన్నారు. మార్వాడీలు వ్యాపారాలు పెడితే వద్దని చెప్పాలని, పాత షాపుల వారు నకిలీ వస్తువులు లేకుండా ఎంఆర్ పి రేట్లకే విక్రయించాలని హెచ్చరించారు. గిరిజన జెఎసి చైర్మన్ రాజేషా నాయక్ మాట్లాడుతూ మార్వాడలు మనువాదులని, మర్వాడి హాటావో తెలంగాణ బచావో ఉద్యమాన్ని కొనాసాగించాలని పిలుపునిచ్చారు. వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డా.కాచం సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసిన మార్వాడీల దుకాణాలేనని, కల్తీ వస్తువులను విక్రయిస్తూ ఆర్యవైశ్యుల దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో ప్రముఖ గాయకుడు మాస్టార్ జీ, పలువురు వ్యాపారస్తులు కరాటే శ్రీహరి, రజనీకాంత్, శ్రీనివాసరావు, ముత్యం గౌడ్, మీసాల మల్లేశం, నరేందర్, వరలక్ష్మి, ఓయూ జేపీసీ నేత బోరెల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్

జూబ్లీహిల్స్ 20 ఆగస్ట్ (వాయిస్ టుడే): బోరబండలో సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా పునాదులు వేసి,అనేక రంగాల్లో దేశాన్ని ముందుంచి,దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా బోరబండ బస్టాప్ లో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసిన. హైదరాబాద్ నగర మాజీ డిప్యూటీ మేయర్ బోరబండ కార్పొరేటర్ బాబా ఫాసిఉద్దీన్.. ఈ కార్యక్రమం లో అశోక్ బండారి, మహేష్ కాసుల, ఆనంద్, యాదయ్య, దేవేందర్,ఖయుమ్, హిదాయత్, రంగా నాయక్,జీవన్ నాయక్,మున్నా,శంకర్, బాలు యాదవ్,మహేందర్, నరేష్, చెన్నయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.



## విజయపురి,న్యూ విజయపురి కాలనీలో 1 కోటి 50 లక్షలతో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు

### - ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ డివిజన్ విజయపురి కాలనీ,న్యూ విజయపురి కాలనీ లో రూ.కోటి 50 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. డివిజన్ లోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మాణాలను చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి చెప్పారు.ఉప్పల్ డివిజన్ ను సమస్యలు లేని డివిజన్ గా, ఆదర్శ డివిజన్ గా తీర్చి దిద్దుతున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ వెన్నల గౌడ్ రాములు,శ్రీపతి నరేందర్ రెడ్డి, మాధవరెడ్డి, నరసింహారెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి , మస్తాన్ రెడ్డి, మధు, జంగారెడ్డి, లక్ష్మణ్, రాజేందర్, తుమ్మల దేవి రెడ్డి, భీమ్ సేన్, మోహన్ నాయక్, సల్ల ప్రభాకర్ రెడ్డి, ఈగ అంజయ్య, సుదర్శన్, బొడిగ మల్లేష్, ఉమారాణి, రాణి, శివయ్య, గర్దాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రామంతాపూర్ లో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, యూత్, కాంగ్రెస్ ,ఎన్ఎస్ యుఐ,మహిళా కాంగ్రెస్ ,ఎస్ .సి .సెల్ ,బి.సి.సెల్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మోడీ బిల్డర్స్ వారు నూతన ABC కమిటీ ఏర్పాటు చేసుకున్న సందర్బంగా కొలన్ హన్మంత్ రెడ్డి శుభాకాంక్షలు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 20(వాయిస్ టుడే): (కుత్బుల్లాపూర్ నియోజకవర్గం) 130 డివిజన్ అపురూప కాలనీ గార్డెనియా అపార్ట్మెంట్ మోడీ బిల్డర్స్ వారు నూతన %ూదీజ% కమిటీ ఏర్పాటు చేసుకున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి లి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు: కె .ధనుంజయ, ప్రధాన కార్యదర్శి: డి చంద్రయ్య రెడ్డి, కోశాధికారి: జేసీ రెడ్డి , వైస్ ప్రెసిడెంట్: వి.శైలజ, కమిటీ సభ్యులు బి వెంకట్, కులకర్ణి, %ావీ% ఝా, ఎజి ఉదయన్, గణేష్ గార్లు మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను హన్మంతన్న శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సంక్షేమ సంఘాలతోనే కాలనీల అభివృద్ధి సాధ్యమవుతుందని, కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, కాలనీ అభివృద్ధికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు , డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి, హరికిరణ్ పటేల్, చందు, కరణ్, సిద్ధనోళ్ళ సంజీవరెడ్డి పాల్గొన్నారు.

# ఎర్రకుంట చెరువు ఎఫ్ఐఎల్ భూముల్లో నుంచి రాకపోకలకు అడ్డుకట్ట వేయాలి

### ఎర్రకుంట చెరువును అభివృద్ధి చేయాలంటూ హైడ్రాను కోరుతున్న కాలనీ వాసులు



నాచారం ఆగస్టు20 (వాయిస్ టుడే):ఎర్రకుంట చెరువు ఎఫఎల్, బఫర్ జోన్ల గుండా భారీ వాహనాల రాకపోకలకు అడ్డుకట్ట వేయాలనీ తార్నాక వాసులు కోరుతున్నారు. గత మే నెలలో హైడ్రా అధికారులు చెరువు ప్రక్షాలన కోసం సర్వే చేశారు. దాదాపు 6 ఎకరాల్లో విస్తీర్ణంలో చెరువు, ఎస్టిఎల్ పాటు 9 మీటర్ల బఫర్ జోన్లను గుర్తించి 14 చోట్ల మార్కింగ్ చేశారు. అయినప్పటికి ఓ బహుళ అంతస్తు నిర్మాణ దారుడు చెరువు ఎఫ్ఎల్ నుంచి అనధికారంగా రోడ్డును వాడుకుంటున్నారు. చెరువు భూముల్లో మట్టి పోస్తూ తరచుగా రోడ్డును చదును చేస్తున్నాడు. ఈ రోడ్డు గుండా నిత్యం భారీ వాహనాలు ట్రక్కులు రాకపోకలు సాగిస్తున్నాయి. అపార్టుమెంట్ నిర్మాణానికి కావాల్సిన నిర్మాణ సామాగ్రిని ఈ మట్టి రోడ్డు గుండానే తరలించడం, వ్యర్థాలను బయటికి తరలించడం వంటివి చేస్తున్నారు. దీంతో తార్నాక వాసులకు ఇబ్బందిగా మారింది. ఈ విషయమై తార్నాక వాసులు పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. తార్నాక సండే మార్కెట్ ప్రధాన రోడ్డు నుంచి చెరువు భూముల్లోకి రాకపోకలు సాగించకుండా చర్యలు తీసుకోవాలనీ కోరుతున్నారు. ఎందుకంటే ప్రస్తుతం తాత్కాలికంగా అనధికారింగా వాడుకుంటున్న రోడ్డును నూతనంగా చేపడుతున్న బహుళ అంతస్తుల సముదాయానికి రానున్న రోజుల్లో అధికారిక రోడ్డుగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయనీ తార్నాక వాసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటుగా చెరువు భూముల్లో భవన నిర్మాణ శిధిలాలను వేయడం, చెరువు భూములను కబ్జా చేయడం వంటి కార్యక్రమాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. వీటన్నింటికి అడ్డుకట్ట వేయాలంటే నాగార్జునగర్ కమ్యునిటీ హాల్ ఎదురుగా ఉన్న మట్టి రోడ్డు వద్ద రాకపోకలు బంద్ చేసేలా చర్యలు చేపట్టాలనీ కోరుతున్నారు. వీలైనంత తొందరగా చెరువును అభివృద్ధి చేయాలనీ తార్నాక ప్రజలు హైడ్రా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు..

# మూఢనమ్మకాల నిర్మూలన చట్టాన్ని చేస్తాం...

### పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్




సికింద్రాబాద్, ఆగస్టు 20 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రం లో త్వరలో జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో మూఢనమ్మకాల నిర్మూలన చట్టం చట్టం చేస్తామని పిసిసి అధ్యక్షుడు, యం ఎల్ సి బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. హేతువాది

నరేంద్ర దబ్బోల్కర్ వర్ధంతి, జాతీయ సైంటిఫిక్ టెంపర్ దే పునస్కరించుకొని. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్ర లో మూఢనమ్మకాల నిర్మూలన చట్ట సాధన సమితి అధ్వర్యంలో మూఢనమ్మకాలు నిర్మూలన చట్ట సాధన పై చర్చా గోష్టి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అధిగాగా హజరైన పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ మూఢనమ్మకాల నిర్మూలన ముసాయిదా చట్టం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో మూఢనమ్మకాల నిర్మూలన చట్టం ఎంతో అవసరం వుందన్నారు. నిరక్షరాస్యులే కాకుండా ఉన్నత చదువులు చదివిన వారే మూఢనమ్మకాల భ్రమలో వున్నారన్నారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాజ్యసభలో జాతీయ స్థాయి లో చట్టం చేయాలని డిమాండ్ చెసినందున అది మాకు ఆదేశం అయినందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి చట్టం చెస్తామని అన్ని పార్టీలు కూడ మద్దతు ఇస్తారని ఆశించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు లు కలిసి మతోన్మాదాన్ని అడ్డుకొవాల్సిన అవసరం వుందన్నారు. ఎన్నికల సమయంలో నే రాజకీయాలు అని తర్వాత అభివృద్ధి పై కలిసి పనిచేయాలన్నారు. విద్య,ఆరోగ్యం పై ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ మూఢనమ్మకాలు సమాజాన్ని పట్టిపిడిస్తుందన్నారు. సమాజంలో చైతన్యం పెరిగేకొద్ది మూఢనమ్మకాలు పెరుగుతున్నాయన్నారు. బాణమతి,మంత్రాల పేరుతో ఎస్సీ ,బిసిలను సజీవ దహనం చేస్తున్నారన్నారు.తొమ్మిది రాష్ట్రాలలో మూఢనమ్మకాల నిర్మూలన చట్టాలు చేసినందున తెలంగాణ లో కూడ చట్టం చేయాలని ముఖ్యమంత్రి, డిప్యూటీ సియం లకు నివేదిక సమర్పిస్తామన్నారు.

రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ.. దేశంలో సైంటిఫిక్ టెంపర్ ను మొదటి ప్రధాని నెహ్రూ పెంపొందించారన్నారు. కాంగ్రెస్ సోషలిష్టు దేశంగా మార్చేందుకు పని చెస్తుందన్నారు. బిఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్సి కర్నే ప్రభాకర్ మాట్లాడుతు ప్రభుత్వం చట్టం తీసుకరావాలని మా పార్టీ మద్దతు ఇస్తుందన్నారు. ప్రజల విశ్వాసాన్ని గౌరవిస్తునె మూఢనమ్మకాలను వ్యతిరేకించాలన్నారు. సిపియం రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు అబ్బాస్ మాట్లాడుతూ ఎఐ సాంకేతిక పరిజ్ఞానం తో మూఢ విశ్వాసాలను ప్రచారం చెస్తున్నారన్నారు.మూఢనమ్మకాల నిర్మూలన చట్టం కొసం పొరాడుతమన్నారు.ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి రాష్ట్ర నాయకులు ఝాన్సీ, సిపిఐ యం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు సదానందం, విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలకర శ్రీ నివాస్, మూఢనమ్మకాల నిర్మూలన చట్ట సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ రమేష్ , మానవ వికాస సమితి కేంద్ర నాయకులు సాంబశివరావు, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, కులనిర్మూలన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వహిద్,జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షురాలు స్వరాజ్య లక్ష్మీ, విజ్ఞానదర్శిని రాష్ట్ర అధ్యక్షుడు అదామ్ రాజ్,వివిధ సంఘాల నాయకులు గుత్తా జొస్నా, స్కైలాబ్,అనసూయ, స్వరూప, అనురాధ, జ్యోతి,కృష్ణ చంద్, రవి తేజ,జాన్ తదితరులు పాల్గొన్నారు.



## రామంచ శ్రీనివాస్‌కు గౌరవ డాక్టరేట్

సికింద్రాబాద్, ఆగస్టు 22 (వాయిస్ టుడే ప్రతినిధి): ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ నుండి ప్రముఖ సామాజిక కార్యకర్త రామంచ శ్రీనివాస్ (వాసు) గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. సమాజసేవలో ఆయన అందిస్తున్న సేవలను గుర్తించిన యూనివర్సిటీ ఆయనకు గౌరవ డాక్టరేట్ అందించింది. ఈ మేరకు రవీంద్రభారతిలో జరిగిన నేషనల్ కాన్వకేషన్ కార్యక్రమంలో బీఆర్ఎస్ శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనచారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కు ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు, పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీరాంనగర్‌ను పరిశీలించిన హైడ్రా కమిషనర్



సికింద్రాబాద్, ఆగస్టు 20 (వాయిస్ టుడే ప్రతినిధి): ఇటీవల కురిసిన వర్షాలకు వరద నీరు నిలిచిన బాగ్‌లింగంపల్లి లోని శ్రీరాంనగర్ కాలనీ ని బుధవారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. వర్షపు నీటితో పాటు మురుగు నీరు ముంచెత్తడానికి గల కారణాలను తెలుసుకున్నారు. హుస్సేన్‌సాగర్ ఔట్‌లెట్ నాలాను కలుపుతూ 30 ఏళ్ల క్రితం నిర్మించిన పైపులైను బ్లాక్ అవ్వడంతో ఈ సమస్య తలెత్తిందని అధికారులు తెలిపారు. ఇక్కడి ఖాళీ ప్లాట్‌లో బోరు వేసినప్పుడు పైపులైను దెబ్బతిన్నదని చెప్పారు. వెంటనే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, దెబ్బతిన్న పైపులైనుకు మరమ్మతులు చేపట్టాలని హైడ్రా కమిషనర్ సూచించారు. ఈ లోగా మోటార్లు పెట్టి నీటిని మొత్తం ఖాళీ చేయాలని సూచించారు. సమస్యను తెలుసుకుని వెంటనే ఇక్కడకు వచ్చి పరిశీలించిన కమిషనర్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రాన్యూల్స్ ఇండియా, సిఎస్బి ఐఏఎస్ అకాడమీల విద్యా స్కాలర్షిప్ల పంపిణీ




సికింద్రాబాద్, ఆగస్టు 20 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీ గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ & సిఎస్బి ఐఏఎస్ అకాడమీ లు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ నుండి సివిల్ సర్వీస్ ఆశావాహులను పెంపొందించే విద్యా స్కాలర్షిప్ల కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ల నుండి వచ్చిన సివిల్ సర్వీస్ అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ మేరకు హైదరబాద్‌లోని అశోక్ నగర్‌లోని సి ఎస్ బి ఐఏఎస్ అకాడమీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమా చిగురుపాటి ఆధ్వర్యంలో 20 మంది విద్యార్థులకు మెరిట్, ఆర్థిక, వ్యక్తిగత ఇంటర్వ్యూ ప్రతిపాదికన ధ్రువీకరణతో కూడిన సివిల్ సర్వీస్ ఆశావాహక గ్రహీతలకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా

ఆమె మాట్లాడుతూ ఒక సంవత్సరం పాటు ఎలాంటి లాభపేక్ష లేకుండా ఆర్థిక స్కాలర్షిప్ అందజేయాలని మొట్టమొదటి సారి తీసుకున్న నిర్ణయానుసారంగా మొదటి నెలకు సంబంధించి స్టడీ మెటీరియల్ అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వీరికి సంవత్సరం పాటు అవసరమైన హాస్టల్ , ఆర్థిక సహాయం, అధ్యయన సామాగ్రి విద్య పరమైన అవసరాలకు ఈ స్కాలర్షిప్ ద్వారా తమ నుండి ప్రతి నెల, నెల విద్య స్కాలర్షిప్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. తమవంతు ప్రయత్నం ద్వారా విజయం సాధించిన అనంతరం దేశ సేవలో, పరిపాలనలో తమ ప్రాముఖ్యతను చాటుకుంటారని ఆశిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ బి ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ బాలలత, స్కాలర్షిప్ గ్రహీతలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ జోన్స్ స్థాయి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల బదిలీలు చేపట్టి ప్రమోషన్లు ఇవ్వాలి

### గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు....

### ధర్నా చౌక్ వద్ద గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల ధర్నా....



సికింద్రాబాద్, ఆగస్టు 20 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 902 ప్రధానోపాధ్యాయ పోస్టులను పదోన్నతితో నింపాలని అధికారులు యోచిస్తున్నారని, ఆ నిర్ణయాన్ని విరమించి గత 40 సంవత్సరాలుగా విద్యాశాఖలో బదిలీలు నిర్వహించి ప్రమోషన్లు ఇచ్చే సంప్రదాయాన్ని కొనసాగించాలని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు బుధవారం ఇంద్ర పార్క్ వద్దగల ధర్నా చౌక్ లో గెజిటెడ్ ఉపాధ్యాయుల సంఘాలు, అన్ని ఉపాధ్యాయ సంఘాలు ధర్నా చేపట్టాయి. ఈ ధర్నా లో జిహెచ్ఎంఏ రాష్ట్ర కార్యదర్శి హేమచంద్రుడు, టీఎస్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి వెంకట్, ఎస్ టి యు ప్రధాన కార్యదర్శి సదానంద గౌడ్ పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ లక్ష్మన్నలు ముఖ్యులుగా పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం తెచ్చిన మల్టీ జోన్ వ్యవస్థ వల్ల జిల్లా స్థాయి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టును మల్టీ జోన్ స్థాయికి మార్చారని, 2015 తర్వాత వివిధ కారణాలతో ఆగిపోయిన పదోన్నతులను ఎనిమిది సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత 2023 లో షెడ్యూల్ ప్రకటించి మొదటిసారిగా మల్టీ జోన్ స్థాయిలో పదోన్నతులు నిర్వహించి సుమారు 2000 మంది ఉపాధ్యాయులకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పోస్టింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. నూతన మల్టీజోన్ వ్యవస్థ వల్ల జిల్లా స్థాయిలో సీనియార్టీ వ్యత్యాసం ప్రమోషన్ పొందిన వారు వారు పనిచేస్తున్న జిల్లాలో కాకుండా అప్పుడు బదిలీల తర్వాత ఏర్పడిన మారుమూల ప్రాంతాల జిల్లాలకు కేటాయించబడి విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఖమ్మం, వరంగల్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయులు దాదాపు 700 మంది కామారెడ్డి, మెదక్, ఆదిలాబాద్, కొమురం భీం, ఆసిఫాబాద్, నిర్మల్, మహబూబ్నగర్, కర్నూలు జిల్లాలో పనిచేస్తున్నారన్నారు. గత రెండు సంవత్సరాలుగా పదవి విరమణ వలన ఏర్పడిన ఖాళీలు ప్రతి జిల్లాలో ఉన్నందున బదిలీలు నిర్వహిస్తే మల్టీజోన్ వ్యవస్థ వల్ల సుదూర ప్రాంతాలలో పనిచేస్తున్న ఆరోగ్య రీత్యా తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రధానోపాధ్యాయులు (వీరిలో వితంతువులు మహిళలు ఎక్కువ సంఖ్యలో) ఉన్నారని, గత నాలుగు దశాబ్దాల సాంప్రదాయాన్ని కొనసాగించడం వల్ల కొంతమేర ఇబ్బంది పడుతున్న ప్రధానోపాధ్యాయులకు ఊరట కలుగుతుందని, ఒత్తిడికి గురకకుండా పనిచేసే అవకాశం లభిస్తుందని ముఖ్యమంత్రి మన్నించి ప్రధానోపాధ్యాయులకు ఏర్పడిన అవస్థల నుండి విముక్తి కలిగించాలని, సీనియర్ ఉపాధ్యాయులకు నష్టం జరగకుండా ముందుగా బదిలీలు నిర్వహించి తదుపరి ప్రమోషన్స్ ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణచారి, బండారి మధు, వేణుగోపాలరావు, రత్నాకర్ రావు, మూర్తి, విష్ణువర్ధన్ రెడ్డి, దామోదర్ రెడ్డి లతోపాటు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఐటీ రంగంలో సంస్కరణలకు ఆద్యుడు దివంగత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ

### టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్ పల్లి, ఆగష్టు 20(వాయిస్ టుడే): దివంగత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా బుధవారం టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి బాలానగర్, మూసాపేట, కెపిహెచ్బి కాలనీలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఐటీ రంగంతో పాటు పాలనలోను సామాన్యుడి ప్రజల అభివృద్ధే లక్ష్యంగా సంస్కరణలు చేపట్టిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని, నేటి యువత ఆయన బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు సేవా దళ్ నాయకులు , కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్"లో పాల్గొన్న జనసేన నాయకులు కూకట్‌పల్లి జన సేన పార్టీ ఇంచార్జీ ప్రేమ్ కుమార్

కూకట్‌పల్లి, ఆగష్టు 20(వాయిస్ టుడే) నగరంలోని బంజారాహిల్స్ లో గల చిరంజీవి ఐ బ్లడ్ బ్యాంక్ కార్యాలయంలో మెగాస్టార్ చిరంజీవి 70వ జయంతి వేడుకలలో భాగంగా మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ దర్శకుడు సూర్య తేజ, పంతం పవన్ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ప్రత్యేక అతిథిగా పాల్గొని బుధవారం రిబ్బన్ కటింగ్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ రక్తదానం ఒక మహోన్నతమైన సేవ అని యువత రక్తదానంలో ముందుండాలని, సమాజం కోసం నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రేమ కుమార్ ను నిర్వాహకులు శాలువాతో సత్కరించి, ఆయన సమాజానికి చేసిన సేవలు, రాజకీయాల్లో పాటిస్తున్న విలువలు, అందరికీ ఆదర్శప్రాయమని నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కలిగినీడి ప్రసాద్, అడబాల షణ్ముఖ, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, మరియు కార్యకర్తలు, అభిమానులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ పరిధిలో వినాయక చవితి ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### బతుకమ్మ, దసరా నవరాత్రి ఉత్సవాలకు ముందస్తు ఏర్పాట్లు చూడండి....

### జోనల్ కమీషనర్‌ను కోరిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, ఆగష్టు 20(వాయిస్ టుడే) వినాయక చవితి మొదలుకొని రాబోయే పండుగలను ఘనంగా నిర్వహించే విధంగా కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్ పల్లి జోనల్ కమీషనర్ అపూర్వ చౌహాన్ను కలిసి కోరారు. బుదవారం జోనల్ కమీషనర్ కార్యాలయంలో ఆయన్ని కలిసి వినాయక చవితి తదితర పండుగల విషయమై చర్చించారు. ఈనెల 27 నుంచి మొదలయ్యే వినాయక చవితి ఉత్సవాలకు నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లలలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని, నిమజ్జనం నిర్వహించే చెరువుల వద్ద పటిష్టంగా ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో ఏచిన్న ఇబ్బందులు లేకుండా అన్ని చెరువులు, కుంటల వద్ద ప్రత్యేక సిబ్బంది నియామకం, భారీ క్రేన్ల ఏర్పాటు, నిత్యం అన్ని ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకోవడం ద్వారా పండుగలను ప్రశాంతంగా ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా వినాయక చవితి తరువాత వచ్చే బతుకమ్మ పండుగను, దసరా నవరాత్రి ఉత్సవాలను కూడా దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన ఏర్పాట్లపై ముందస్తు అనుమతులు తీసుకోవడం, పనులు నిర్వహించడం వంటివి వెంటనే చేపట్టాలని సూచించారు. నియోజకవర్గంలో వర్షాల మూలంగా ఇబ్బందులు లేకుండా వాటర్ లాగింగ్ పాయింట్లపై అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా లోతట్టు ప్రాంతాలలలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేస్తూ అందరి సంబంధిత అధికారుల సమన్వయంతో సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ చిన్నారెడ్డి, ఈఈతో పాటు ఇతర అధికారులు ఉన్నారు.




## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న రాజ్ ఫ్లేవర్స్ సీజ్

### జిహెచ్ఎంసి ఫుడ్ సేఫ్టీ అధికారులు....

సికింద్రాబాద్, ఆగస్టు 20 (వాయిస్ టుడే ప్రతినిధి): ముషీరాబాద్ నియోజకవర్గం లోని ఆర్ టి సి క్రాస్ రోడ్స్ లోని రాజ్ ఫ్లవర్స్ అండ్ ఫ్రాన్సెస్ ను సీజ్ చేసిన జిహెచ్ ఎంసి విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించి సీజ్ చేశారు. తపడియా డయాగ్నొస్టిక్స్ బిల్డింగ్ లో ఓ ఫ్లోర్ లో గోదాం లో తయారీ కేంద్రం ఏర్పాటు చేసి బేకరీకు సంబందించిన ఫ్లేవర్స్ , ఫ్రాగ్రన్సెస్ తయారు చేస్తున్నారు నిర్వాహకులు తయారు చేస్తున్న వస్తువులలో మోతాదుకు మించి కెమికల్స్ వాడుతున్నట్లు గుర్తించిన అధికారులు చుట్టుపక్కల ఉన్న స్థానికుల ఫిర్యాదుతో రైడ్ నిర్వహించారు.జిహెచ్ఎంసి నియమ నిబంధనలు ఒకటి కూడా పాటించడం లేదని ప్రాపర్టీ టాక్స్ ట్రేడ్ లైసెన్సులు జిహెచ్ఎంసి నియమ నిబంధనలకు అనుగుణంగా చెల్లించకపోవడం రాజ్ ఫ్లవర్స్ లో వాడే సహజ రంగులకి కెమికల్స్ తో కూడిన రసాయనాలను వాడుతున్నారని చుట్టుపక్కల వారి ఫిర్యాదు మేరకు జిహెచ్ఎంసి ఫుడ్ సేఫ్టీ అధికారులు అకస్మాత్తుగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రాజ్ ఫ్లవర్ కు సంబంధించి సంపుల్స్ టెస్ట్ కు తీసుకొని పూర్తి విచారణ నిమిత్తం ల్యాబ్ టెస్ట్ కు పంపించారు.




## విద్యార్థులు ప్రశ్నించే వైఖరి అలవాటు చేసుకోవాలి

### హైడ్రా కమీషనర్ రంగనాథ్

సికింద్రాబాద్, ఆగస్టు 20 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యార్థులు ప్రశ్నించే వైఖరి అలవాటు చేసుకోవాలని హైడ్రా కమీషనర్ రంగనాథ్ ఐపీఎస్ సూచించారు. తమను తాము నమ్ముకొని వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఫస్ట్ సెమ్ విద్యార్థులకు బుధవారం ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమానికి కమిషనర్ రంగనాథ్, క్వాల్కమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ డైరెక్టర్ సుమన్ సిన్హా,ఓయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ లు హాజరై మాట్లాడారు. ఇంజనీరింగ్ లో విజయం సాధించడానికి కీలక దశలను వివరించారు. కళాశాలలో పొందిన స్వేచ్ఛను జాగ్రత్తగా సానుకూల మార్గమంలో ఉపోయించుకోవాలని తెలిపారు. మాదక ద్రవ్యాలు, మద్యపానం,ధూమపానం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.యద్భావం తద్భవతి అని తనను తాను నమ్ముకొని ముందుకు నడవాలన్నారు. సోషల్ మీడియా ప్లాట్ ఫారం పై పూర్తిగా ఆధార పడకుండా అధ్యాపకుల నైపుణ్యాన్ని ఉపయోగించుకోవాలని చెప్పారు. నైపుణ్య ఆధారిత విద్యనే చాలా ముఖ్యం అన్నారు. విద్యతో పాటు సామాజిక స్పృహను కూడా కలిగి ఉండాలి తెలిపారు. రైజింగ్ తెలంగాణ దిశగా ఓయూలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.చంద్రశేఖర్, సీడీఏఏసి డైరెక్టర్ ప్రొఫెసర్ ఎ.కృష్ణయ్య, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.మంగు తదితరులు పాల్గొన్నారు.




## జవలా(కే) గ్రామ వాసికి డాక్టరేట్

సికింద్రాబాద్, ఆగస్టు 20 (వాయిస్ టుడే ప్రతినిధి): జవూల(కె), గ్రామానికి చెందిన మాధవరావు, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి మంగళవారం డాక్టరేట్ పట్టా అందుకొని గ్రామానికే కాకుండా మండలానికీ గౌరవాన్ని తీసుకువచ్చారు.ఆర్థికంగా అత్యంత వెనుకబడిన కుటుంబం నుండి వచ్చిన ఆయన ఈ స్థాయి విజయాన్ని సాధించడం విశేషంగా నిలిచింది. జాజూల్వాడ్ రోహిదాస్ %-% గంగబాయి దంపతుల కుమారుడైన మాధవరావు, "మంజుల్ భగత్ కె ఉపన్యాసో మే ఆధునిక సమాజ్ కే యథార్థ"అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ 84 వ వార్షికోత్సవ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో ఛైర్మన్ డా. నారాయణన్ చేతుల మీదుగా ఆయనకు పీహెచ్.డి పట్టా ప్రదానం చేయబడింది. ఈ పరిశోధనకు డా. సంగీత వ్యాస్ మార్గదర్శకత్వం వహించారు.రజక సమాజానికి చెందిన మాధవరావు, తానూర్ మండలంలో పిహెచ్డి పొందిన మొదటి వ్యక్తి కావడం ప్రత్యేకత. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, అధ్యాపకులు, సహచరులు, మిత్రుల ప్రోత్సాహం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగాను. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందడం ఎంతో గర్వకారణం" అని ఆనందం వ్యక్తం చేశారు.మాధవరావు విజయంతో గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది. మిత్రబృందాలు, బంధుమిత్రులు, గ్రామస్తులు ఆయనను ఘనంగా అభినందించి, మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# యూరియా సక్రమ పంపిణీకి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలి

### జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు

### జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు కేటాయింపు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్( వాయిస్ టుడే ) ఆగస్టు 20 : జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని, యూరియా సక్రమ పంపిణీకి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.

బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్‌లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అధికారులు, వ్యవసాయ అధికారులు, ఎరువుల కంపెనీల ప్రతినిధులు, డీలర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియాను జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు అవసరం మేరకు కేటాయించడం జరిగిందన్నారు.

యూరియా సక్రమంగా పంపిణీలో వివిధ ఎరువుల కంపెనీల ప్రతినిధులు, ఎరువుల డీలర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు. రెవెన్యూ పోలీస్ వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో సక్రమ పంపిణీ జరిగేలా చూడాలని, పంపిణీలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ముఖ్యంగా వ్యవసాయ అధికారులపై గురుతరమైన బాధ్యత ఉందన్నారు. ఉన్న యూరియా నిల్వలను నిజాయితీగా అవసరం ఉన్న రైతులకే పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు అనవసరంగా యూరియాను నిల్వ ఉంచుకో వద్దని అవసరం ఉంటేనే యూరియాను తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కేంద్రాల వద్ద ఎక్కువమంది రైతులు గుమ్మి గుడి ఉండకుండా ప్రణాళిక బద్ధంగా ప్రతిరోజు ప్రతి మండలంలో 3 గ్రామాల రైతులకు యూరియా అందించేలా ముందస్తుగా టోకెన్లు అందజేసి, యూరియా పంపిణీ సమయంలో రైతులకు పంటల ఆరోగ్య దీపిక కార్డులలో పంపిణీ చేసిన యూరియా వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాల వద్ద ఎక్కువమంది రైతులు వస్తున్న నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ ద్వారా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. యూరియాకు బదులు నానో యూరియా యొక్క ప్రాముఖ్యతను వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అందుకుగాను వివిధ ఎరువుల కంపెనీల ప్రతినిధులు, జిల్లాలోని 650 డీలర్ల వద్ద నానో యూరియా అందుబాటులో ఉంచుకుంటూ రైతులకు అవగాహన కల్పిస్తూ వినియోగించేలా ప్రోత్సహించాలన్నారు. ప్రగతిశీల రైతులకు నానో యూరియా లాభాల గురించి వివరిస్తూ వారి ద్వారా సామాన్య రైతులలో నానో యూరియా వాడకం పై చైతన్యం కల్పించాలన్నారు. యూరియా సక్రమ సరఫరా లో భాగంగా అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యంగా యూరియా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డి సి ఓ నీరజ, డిపిఓ కల్పన, డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, వివిధ ఎరువుల కంపెనీల ప్రతినిధులు, ఎరువుల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



## బిసి సమాజానికి సేవలందిస్తున్న చక్ర హరి రామరాజు

### బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి

సికింద్రాబాద్, ఆగస్టు 20 (వాయిస్ టుడే ప్రతినిధి): 80 సంవత్సరాల వయసులో కూడా బీసీ సమాజం అభివృద్ధిని ఆకాంక్షిస్తూ సేవలందిస్తున్న చక్ర హరి రామరాజును బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రభాకర్ లు ఘనంగా సత్కరించారు. మహాత్మ జ్యోతిబాపూలే కమిటీ చైర్మన్ బిసి సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు చక్ర హరి రామరాజు 80 వ జన్మదిన వేడుకలు సత్య టీవీ యాజమాన్యం నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాజుల శ్రీనివాస్ గౌడ్, కుందారం గణేష్ చారి, ప్రభాకర్, విశ్వనాథం, రమేష్, షణ్ముఖ చారి, సత్యనారాయణ హాజరై చక్ర హరి రామరాజు దంపతులను ఘనంగా సత్కరించి అభినందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో షణ్ముఖ చారి, సోమ మల్లన్న, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు లబ్ధిచేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

తొర్రూరు, ఆగస్ట్ 20 వాయిస్ టుడే : ప్రతి పేదలకు అన్ని విధాలుగా లబ్ధి చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న కొత్త రేషన్ కార్డులను బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు తొర్రూరు పట్టణంలోని రేషన్ షాప్ లో నూతన లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేదల కష్టాలను అర్థం చేసుకొని ఆహార భద్రతతో పాటు రేషన్ కార్డులను అందించిందన్నారు. పల్లె ప్రజలకు అండగా నిలిచే విధంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య,చాపల బాపురెడ్డి,గంజి విజయపాల్ రెడ్డి,గుండాల నర్సయ్య,జలకం శ్రీనివాస్, వెంకటాచారి,తాళ్లపల్లి బిక్షం గౌడ్, సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి, నడిగడ్డ శ్రీనివాస్,కల్లూరి కుషాల్, రాజేష్ యాదవ్, జింజిరాల మనోహర్,ముద్దసాని సురేష్, వెలుగు మహేశ్వరి, పంజా కల్పన, జలీల్,గూడేల్లి రామచంద్రయ్య, జలగం వెంకన్న,మహేష్ యాదవ్, యశోద,దేవేందర్, రేషన్ షాప్ డీలర్లు సోమిరెడ్డి, సోమయ్య, శ్రీనివాస్, వార్డు ఆఫీసర్లు మురళి, అజయ్, నరేష్, సురేష్, బ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం



హైదరాబాద్,ఆగస్టు 20: నగరంలో ఈ నెల 21వ తేదీన జరగబోయే శివ నందీశ్ బాబు - శ్రావణిల వివాహ రిసెప్షన్ కు హాజరు కావాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బర్కత్ పురలోని అవంతి విద్యాసంస్థల చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా నందీష్ బాబు కు సీఎం రేవంత్ రెడ్డి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రావణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భూమి కబ్జా యత్నం.. ఎస్టీ రైతు ఆవేదన

### హుస్సేన్ నాయక్‌ను కలిసిన వెలికట్టే గ్రామ రైతు బాబురావ్



తొర్రూరు, ఆగస్ట్ 20 వాయిస్ టుడే : మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం వెలికట్టే గ్రామ శివారులో రెండు ఎకరాల భూమిపై కబ్జా ప్రయత్నం జరుగుతోందని పెద్దమంగ్య తండాకు చెందిన రైతు జాటోతు బాబురావ్ ఆవేదన వ్యక్తం చేశారు.సర్వే నంబర్ 185/సి/3/2 లోని రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి, పట్టాదారు పాస్‌బుక్ కూడా పొందానని ఆయన తెలిపారు.తన భూమిలోకి అనుమాండ్ల రాంరెడ్డి, బిళ్ళ యాదిరెడ్డి, అలమంచ శ్రీనివాసరెడ్డి, కందుకూరి కృష్ణమూర్తి, శ్రీరామ్ ప్రవీణ్, తుమ్మ శిరీష, రాధ తదితరులు సర్వే నంబర్ 162, 168లో ప్లాట్లు కొనుగోలు చేశామని చెబుతూ తన భూమిలోకి అక్రమంగా ప్రవేశించారని ఆరోపించారు.నా భూమిపై సివిల్ కేసు తొర్రూరులో పెండింగ్‌లో ఉండగానే, వారు కబ్జా ప్రయత్నాలు చేస్తున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు లేవు.కబ్జాదారుల నుంచి నా భూమిని రక్షించండి, న్యాయం చేయండి అంటూ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ ను వేడుకున్నారు. నా భూమిని కబ్జా చేసిన వారిపై కేసు చేయాలని బాధితులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జె. బద్రు, జే. శ్రీను, జె.లచ్చిరాం, జె.నారన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

**ఆధారాలను బట్టి కేసు నమోదుచేశాం: తొర్రూర్ ఎస్సై జి ఉపేందర్**

తొర్రూరు మండలం వెలికట్టె గ్రామ శివారులో సర్వేనెంబర్ 168 భూమి ప్లాట్లుగా చేయబడి కొన్నట్టుగా గత ఏడు సంవత్సరాలుగా రిజిస్ట్రేషన్ పత్రాలు, నాలా పన్ను పత్రాలు ఆధారాలు అనుమాండ్ల రామ్ రెడ్డి తదితర వ్యక్తుల దగ్గర పూర్తి ఆధారాలు ఉన్నందున జాటోత్ బాబురావు వాళ్ల మీద కేసు ఫైల్ చేసినట్టుగా తెలిపారు.



## సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

తొర్రూరు, ఆగస్ట్ 20 వాయిస్ టుడే : ఆగస్టు 22,23 తేదీలలో తొర్రూరు మండల కేంద్రంలో తిరుమల ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఎం పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎం డి యాకూబ్ పిలుపునిచ్చారు. బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతుల విజయవంతం కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించి విరాళాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎండి యాకూబ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మతం, మత విశ్వాసాల పేరుతో పరిపాలన కొనసాగిస్తుందని వారు అన్నారు. దేశంలో ఇప్పటికే అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుందని, బీహార్ లో 65 లక్షల ఓట్లను అక్రమంగా ఎలాంటి ఆధారాలు లేకుండా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఉపయోగించుకొని ఓట్లను తీసివేసి ప్రజల హక్కులను, ప్రజాస్వామ్య విలువలను అవహేళన చేస్తున్నారని వారు ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీ లోఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపిస్తే కేంద్ర ప్రభుత్వం మాత్రం బీసీ రిజర్వేషన్లను ఒప్పుకుంటానికి సిద్ధంగా లేకపోవడం చాలా విడ్డూరమని వారు అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక న్యాయం, మిగతా రాష్ట్రాలలో ఒక న్యాయమా అని వారు ప్రశ్నించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికే బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం జరిగింది. బీసీ రిజర్వేషన్లు ముస్లిం లు కూడా ఉన్నారు కాబట్టి మేము ఒప్పుకోవడం లేదు అని అనడం ఎంతవరకు సమంజసం అని వారు ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. బిజెపి పార్టీ మత విశ్వాసాలను, మూఢవిశ్వాసాలను తిప్పికొట్టాలంటే నాయకులకు తరఫీదు అవసరమని ఇలాంటి రాజకీయ శిక్షణ తరగతులు నాయకత్వాన్ని చైతన్యం కావడానికి ఉపయోగించుకోవాలి వారు అన్నారు. ఆగస్టు 22 23 తేదీల్లో తొర్రూరు పట్టణ కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్ లో జరిగే జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మార్క సాంబయ్య , డొనుక దర్గయ్య, జమ్ముల శీను, ఎండి నజీర్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబాని దర్గా

## నేటి నుండి కాజీపేట దర్గా ఉత్సవాలు ప్రారంభం

## దేశ నలుమూలల నుండి హాజరుకానున్న వేలాది భక్తులు

## గంధం తీసుకురావడంతో ప్రారంభంకానున్న ఉత్సవాలు

**ప్రభుత్వం తరుపున పూర్తయిన పనులు..**

**హాజరుకానున్న డిప్యూటీ సీఎం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు**

**దర్గా ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు, రైలు సదుపాయం**

**22న సూఫీ సందేశం.. హాజరుకానున్న వివిధ మతాల పీఠాధిపతులు**



వాయిస్ టుడే, ఉమ్మడి వరంగల్: కుల మతాలకు అతీతంగా ప్రతీ ఏటా నిర్వహించే ఉర్సు ఈ షరీఫ్ హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబాని దర్గా (రహమతుల్లా అలే) ఉత్సవాలు నేటి నుండి ప్రారంభంకానున్నాయి. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలకు దేశ నలుమూలల నుండి వేలాదిమంది భక్తులు హాజరుకానున్నారు.దర్గా ఉత్సవాల సందర్భంగా దర్గా పీఠాధిపతి ఖుస్రూ పాషా ఆధ్వర్యంలో దర్గా ఆవరణలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఖుస్రూ పాషా మాట్లాడుతూ ప్రతి ఏటా దర్గా ఉత్సవాలకు వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుందని గత ఏడాది 60 వేల మంది భక్తులు దర్గా సందర్శించారని ఈ సంవత్సరం భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అన్నారు

**గంధం ఊరేగింపుతో ఉత్సవాలు ప్రారంభం..**

హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబాని దర్గా పీఠాధిపతి కుటుంబ సభ్యులు స్వయంగా గంధం చెక్కతో తీసిన చందనం(సంధల్) ఊరేగింపుగా మందిరానికి తీసుకువచ్చి వారి పూర్వీకుల సమాధులకు పూసి పూలు నూతన వస్త్రాలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేయడంతో దర్గా ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఈరోజు(గురువారం) అర్ధరాత్రి 12 దాటిన తర్వాత మేళ తాళాలతో, యువకుల నృత్యాలు, టపాసులు కాల్చుతూ సందల్ ఊరేగింపు వేలాది మంది భక్తులతో ఉంటుంది. ఈ ఊరేగింపులో దర్గా పీఠాధిపతి ఖుస్రూ పాషా స్వయంగా సందల్ ను ప్రత్యేక పాత్రలో తలపై పెట్టుకొని తీసుకువస్తున్న సందర్భంలో భక్తులు దానిని ముట్టుకోవడానికి ప్రయత్నిస్తారు. అలా ముట్టుకోవడం వలన వారు ఎంతో అదృష్టవంతులుగా భావిస్తారు. ఆ సమయంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తారు. హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబాని దర్గా ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం తరపున పనులు చకచకా పూర్తయ్యాయి. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ మునిసిపాలిటీ ఆధ్వర్యంలో దర్గా ఆవరణలో ఎలాంటి చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేశారు. ఉత్సవాలు జరిగే మూడు రోజులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ అధికారులు తాగునీరుని ఏర్పాటు చేశారు. దర్గా ఆవరణ చుట్టూ ఎలాంటి పిచ్చి మొక్కలు లేకుండా తీసివేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఇలాంటి అపరిశు భ్రత లేకుండా చూడాలని అధికారులు సిబ్బందిని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు. జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. దేశ నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఏమైనా ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే పరీక్షించడానికి అత్యవసర వైద్య సేవలను ఏర్పాటు చేశారు. మూడు రోజులు సాగే దర్గా ఉత్సవాలలో ఎలాంటి దొంగతనాలు, గొడవలు జరగకుండా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాలతో 24 గంటలు పోలీసుల పర్యవేక్షణ కోసం సీసీ కెమెరాలను, పోలీస్ ఔట్ పోస్టును ఏర్పాటు చేశారు. దర్గా ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం దర్గా కమిటీ ప్రత్యేక ప్రైవేటు బస్సులను, ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసింది రైల్వే శాఖతో మాట్లాడి ప్రత్యేక రైలు కూడా ఏర్పాటు చేయనుంది. సొంత వాహనాలలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సెయింట్ గాబ్రియల్ దర్గా కాజీపేట ప్రభుత్వ పాఠశాల గ్రౌండ్ లను పార్కింగ్ లకు కేటాయించారు. అంతేకాకుండా మరీ ముఖ్యంగా దర్గా ఉత్సవాలకు వచ్చే భక్తులకు సుమారు 30 వేల మందికి మూడు రోజులపాటు భోజనం ఏర్పాటు చేయనున్నట్లు పీఠాధిపతి ఖుస్రూ పాషా తెలియజేశారు.

**హాజరుకానున్న ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు..**

మూడు రోజులు భక్తిశ్రద్ధలతో అట్టహాసంగా జరగనున్న హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబాని దర్గా ఉత్సవాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వచ్చే అవకాశం ఉందని ఖుస్రూ పాషా తెలిపారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు దర్గా ఉత్సవాలకు రానున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఇంకా ఖరారు కాలేదని పీఠాధిపతి ఖుస్రూ పాషా అన్నారు.

**రేపు సూఫీ సందేశం..**
**హాజరుకానున్న వివిధ మతాల పీఠాధిపతులు**

హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబాని దర్గా అన్ని మతాలు అన్ని కులాల వారికి భిన్నత్వంలో ఏకత్వంగా ఉంటుందని సబ్కా మాలిక్ ఏక్ హై అని హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబాని దర్గా పీఠాధిపతి ఖుస్రూ పాషా అన్నారు. దర్గా ఉత్సవాల సందర్భంగా ఈ సంవత్సరం పీఠాధిపతి ఖుస్రూ పాషా ఆధ్వర్యంలో సూఫీ సందేశం ఏర్పాటుచేయనున్నారు. సూఫీ సందేశం కార్యక్రమం ఐక్యతకు చిహ్నం అని ఖుస్రూ పాషా అన్నారు. సూఫీ కార్యక్రమానికి దేశ నలుమూలల నుండి వివిధ రాష్ట్రాల నుండి వివిధ మతాలకు చెందిన సుమారుగా 300 మంది పీఠాధిపతులు బిషప్ లు హాజరు కానున్నారని తెలిపారు ముఖ్యంగా హిందువుల పీఠాధిపతి శంకరాచార్య హాజరయ్యే అవకాశం ఉందని ఖుస్రూ పాషా చెప్పారు వచ్చే పీఠాధిపతుల కోసం ప్రత్యేక ఏర్పాటు చేశామని తెలిపారు. దర్గా ఉత్సవాలకు వచ్చే భక్తులు జాగ్రత్తగా వచ్చి భక్తిశ్రద్ధలతో దైవ దర్శనం పొంది తిరిగి క్షేమంగా గృహాలకు వెళ్లాలని ఖుస్రూ పాషా విజ్ఞప్తిచేశారు.

# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు మంచి బోధన అందించాలని లక్ష్యంతో టిఎల్ఎం మేలా నిర్వహణ

## మండల విద్యాధికారి శ్రావణ్ కుమార్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 20: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొదురుపాక జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో మండల స్థాయి టిఎల్ఎం మేళాను నిర్వహించారు. మండలంలోని ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు వినూత్నమైన టిఎల్ఎం లను తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్వాలిటీ కోఆర్డినేటర్ శైలజ హాజరై మేళాను ప్రారంభించారు. మండల విద్యాధికారి శ్రావణ్ కుమార్ తో కలిసి శైలజ ఉపాధ్యాయులు తయారు చేసిన టిఎల్ఎం లను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు టిఎల్ఏం అవశ్యకత నిర్వహణ ల గురించి వివరించారు. టిఎల్ఎం ల ద్వారా విద్యార్థులకు బోధనా భ్యాసన ప్రక్రియలు అందించవచ్చునని తెలియజేశారు. అనంతరం మండల విద్యాధికారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించే భాగంలో నిర్వహించినట్లు తెలిపారు . టి ఎల్ ఎం ఉపయోగం నిత్య కృత్యంగా ఉండాలని ఆకర్షనీయమైన టిఎల్ఎం ద్వారా విద్యార్థులకు అర్థవంతమైన బోధన నాణ్యమైన విద్య అందించవచ్చు అని పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన టిఎల్ఎం లలో పది ఉత్తమమైన ప్రాజెక్టులను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ,ఉషారాణి, మధుసూదన్ రావు ,బూరుగుపల్లి ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ,ఆర్పీలు జగన్మోహన్, కనకయ్య ,నరేష్ ,నరేందర్ ,రవికుమార్, సురేంద్ర స్వామి, కుమారస్వామి ,చంద్రశేఖర్లు మరియు సీఆర్పీలు తిరుపతి, శ్రీనివాస్ ,సుజాతాలు ఉన్నారు.

# ఫోటోగ్రఫీ దినోత్సవ పోటీలలో బహుమతి సాధించిన ఎతెమాద్ దినపత్రిక ఫోటోగ్రాఫర్ షర్ఫుద్దీన్ మాషుక్



వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 20 : ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్టాఫ్ ఫోటో జర్నలిస్టులకు నిర్వహించిన ఫోటో కాంటెస్ట్ విజేతలను న్యాయనిర్ణేతలు ప్రకటించారు. కేయూ జర్నలిజం విభాగధిపతి సంగాని మల్లేశ్వర్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గాదె లింగమూర్తి, కేయూ పూర్వ పీఆర్వో వేదాంతం కృష్ణమాచారి లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి కాంటెస్ట్ కు వచ్చిన ఫొటోలను వడబోసి ఎంపిక చేశారు. ప్రతీ ఫోటోను క్షుణ్ణంగా పరిశీలించారు. కోడ్ నేమ్ ద్వారా ఫోటోలను ఎంపిక చేసిన తర్వాత పేర్లను ప్రకటించారు.

ఉత్తమ వార్త చిత్రం విభాగంలో "జీవనవైవిద్యం" కాప్షన్ ఫోటోకు సాక్షి దినపత్రిక స్టాఫ్ ఫొటో గ్రాఫర్ పెద్దపల్లి వరప్రసాద్ కు ప్రథమ బహుమతి గెలుపొందారు. "ఆపత్కాలం" కాప్షన్ ఫోటోకు గాను ఎతెమాద్ దినపత్రిక ఫోటోగ్రాఫర్, షర్ఫొద్దిన్ మాషూక్ కు ద్వితీయ బహుమతి, "ఆసరాసంబురం" ఫోటోకాప్షన్ ఫోటోకు గాను నమస్తే తెలంగాణ దినపత్రిక ఫోటోగ్రాఫర్ , మేరుగు ప్రతాప్ లు తృతీయ బహుమతులు గెలుపొందారు.

1. కన్సోలేషన్ బహుమతులు
గోవర్ధనం వేణుగోపాల్, సాక్షి,
2. సంపెట సుధాకర్-ఆంధ్రజ్యోతి,
3. పాలకుర్తి మధు-ఆంధ్రజ్యోతి,
4. వీరగోని హరీష్-ఆంధ్రజ్యోతి,
5. ఆవుల సంపత్-ఈనాడు, లకు కన్సోలేషన్ బహుమతులు దక్కాయి.

ఇప్పటివరకు వరంగల్లో ఫోటో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ఎవరూ కాంపిటీషన్ పెట్టలేదని తమ కమిటీ ఫోటో జర్నలిస్టుల కోసం ఆలోచించి వారిని గౌరవించటం సముచితమని బావించి ఈ పని చేసిందని అన్నారు.

ఉత్తమ న్యూస్ పిక్చర్ కు ప్రథమ బహుమతి కింద 10 వేల రూపాయల నగదు బహుమతి, శాలువా, జ్ఞాపిక, ప్రశంసాపత్రము ద్వితీయ బహుమతి కి 5,000/-, తృతీయ బహుమతికి 3,000/- నగదు బహుమతులతో పాటుగా కన్సోలేషన్ బహుమతి కింద ఒక్కొక్కరికి 1000/- చెప్పిన నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసాపత్రము అందజేయడం జరుగుతుందని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారి వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, బోల్ల అమర్ లు తెలిపారు

బహుమతుల ప్రధానోత్సవం ను గురువారం 10:30 గంటలకు ప్రెస్ క్లబ్ లో విజేతలకు అందజేయానున్నట్లు ప్ర గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్ లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి వైస్ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య హాజరౌతారని గౌరవ సభ్యులు హజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు. ముఖ్య అథిధుల చేతుల మీదుగా విజేతలకు బహుమతుల ప్రధానం జరుగుతుందని అన్నారు.



## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ జయంతి వేడుకలు

తొర్రూరు, ఆగస్ట్ 20 వాయిస్ టుడే : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశంలో సాంకేతిక విప్లవ నిర్మాత అని,ఐటీ రంగ వృద్ధికి బాటలు వేశారని కొనియాడారు. దేశానికి సుస్థిర పాలన అందించి ఆదర్శంగా నిలిచాడని తెలిపారు.గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్య రంగాల్లో ఆయన అమలు చేసిన పథకాలు దేశానికే మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన రాజీవ్ గాంధీ గ్రామపంచాయతీ వ్యవస్థను బలపరిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకట చారి,యూత్ పట్టణ అధ్యక్షుడు బసనబోయిన మహేష్ యాదవ్,నాయకులు జలకం శ్రీనివాస్, సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి,కల్లూరి కుశాల్, ముద్దసాని సురేష్, జంజీరాల మనోహర్, జలీల్, వెలుగు మహేశ్వరి, పంజా కల్పన,బిజ్జాల అనిల్, జలగం వెంకన్న,యశోద, మహంకాల దుర్గేష్, జాటోత్ రమేష్ నాయక్, నడిగడ్డ మధు, నడిగడ్డ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**ఆత్మకూరు, దామెర మండలాలలో కలెక్టర్ పర్యటన**

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: హనుమకొండ జిల్లా ఆత్మకూరు మరియు దామెర మండల కేంద్రాలలలో ఏర్పాటుచేసిన కుట్టు శిక్షణ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా కుట్టు శిక్షణ కేంద్రం ట్రైనర్స్, కుట్టు శిక్షణలో మెలకువలు నేర్చుకుంటున్న మహిళలతో కలెక్టర్ మాట్లాడారు. కుట్టు శిక్షణ కేంద్రం గురించిన వివరాలను నిర్వాహకులు, అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కుట్టు శిక్షణ కేంద్రం ద్వారా ఇప్పటివరకు ఎంతమంది మహిళలు శిక్షణ పొందారని, కుట్టు శిక్షణలో నైపుణ్యాభివృద్ధిని ఎలా పెంపొందిస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. శిక్షణానంతరం ఉపాధి అవకాశాలను గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుట్టు శిక్షణలో నైపుణ్య అభివృద్ధిని సాధించాలని మహిళలకు సూచించారు. శిక్షణానంతరం ఉపాధి అవకాశాలు ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. మహిళా కుట్టు శిక్షణ నైపుణ్య అభివృద్ధి కేంద్రం ఆవరణలో కలెక్టర్ మొక్క నాటి నీళ్లు పోశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, సెర్ప్ అడిషనల్ డిఆర్డివో వెంకటే శ్వర్లు, ఎంపీడీవో కల్పన, డిపిఎం రాజేంద్రప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## మీనాక్షి నటరాజన్, మహేష్ గౌడ్‌ల పాదయాత్ర విజయవంతం చేయాలి

**ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు**

హనుమకొండ, వాయిస్ టుడే: ఏఐసిసి తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆగస్టు 25న సాయంత్రం 5 గంటలకు వర్ధన్నపేట నియోజక వర్గంలో చేపట్టనున్న జనహిత పాదయాత్ర తో పాటు ఆగష్టు 26న జరిగే శ్రమదానం, పార్టీ కార్యకర్తల తో ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు, కార్యకర్తలతో నిర్వహించే సమావేశం ను విజయవంతం చేయాలని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు అన్నారు. బుధవారం హన్మకొండ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తలతో ఎమ్మెల్యే ఆత్మీయ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ లో ఉన్న అన్ని విభాగాల శ్రేణులు స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పార్టీ ముఖ్య నాయకులకు దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ ఆత్మీయ సమన్వయ సమావేశంలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల మరియు గ్రామస్థాయి వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
గురువారం, 21 ఆగష్టు 2025





## పాము కాటుకు యువకుడు మృతి

చిగురుమామిడి, ఆగష్టు 20 (వాయిస్ టుడే): పాము కాటుకు గురై యువకుడు మృతి చెందిన ఘటన చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబీకులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సుందరగిరి గ్రామానికి చెందిన మెడబోయిన రమేష్ (40) బుధవారం రోజున వ్యవసాయ పనుల నిమిత్తం బావి వద్దకు వెళ్ళగా కూరగాయలు కోస్తున్న క్రమంలో అతనిని పాము కాటు వేసింది. వెంటనే రమేష్ ను తన కుటుంబీకులు హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రమేష్ మృతి చెందినట్లు వెల్లడించారు. పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలియజేశారు. ఈ ఘటన పై సమాచారం అందుకున్న చిగురుమామిడి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టి నట్లు ఎస్.ఐ. రేణికుంట సాయికృష్ణ తెలిపారు. కొద్ది నెలల క్రితమే మృతుడి తండ్రి చనిపోగా ప్రస్తుతం జరిగిన ఈ సంఘటనతో మృతుడి కుటుంబీకులు, చుట్టు ప్రక్కల ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు. కాగా మృతుడికి భార్య రజిత (34), కూతురు అశ్విత (21), కుమారుడు శ్రీనాథ్ (18) లు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని సాయం అందించాలని కుటుంబీకులు, స్థానికులు కోరారు.



## యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు

### వెంకట్రావుపల్లి వద్ద పోలీస్ చెక్ పోస్ట్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 20: యూరియా పంపిణీ కేంద్రాల వద్ద జిల్లాలో యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లో సిబ్బంది 24/7 నిరంతరం పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తూ యూరియా అక్రమ రవాణా చేసేవారిని పట్టుకోవడం జరుగుతుందాని పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ మహేష్ బి గీ తే జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ల ఆదేశాల మేరకు బోయినపల్లి మండలం వెంకట్రావు పల్లె వద్ద జిల్లా సరిహద్దు పోలీస్ చెక్పోస్ట్ ఏర్పాటు చేశారు. యూరియా అక్రమంగా తరలకుండా ప్రతిష్ట చర్యలు చేపడుతున్నారు.రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు.ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది హెచ్చరించారు.




## గణేష్ మండపాల వద్ద పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలి

### చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి
### డి జే నిర్వాహకులకు రూరల్ సీ ఐ శ్రీనివాస్ సూచనలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 20: బోయినపల్లి మండల పరిధిలోని డి.జే యజమనులతో సమావేశం నిర్వహించి డి.జే యజమానుల తో వేములవాడ రూరల్ సీ ఐ సమావేశం నిర్వహించి వారికి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీ ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా డి.జే లు నిర్వహించిన ,యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద కానీ,శోభయాత్రలో కానీ డీజేలు కానీ యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించిన డి.జే యజమానులతో పాటుగా నిర్వహకులపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.గణేష్ మండపాల వద్ద పోలీస్ అధికారుల అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని అదికూడా రాత్రి 10 గంటల వరకు మాత్రమే అని,అధిక శబ్దాలు చేసే డి.జే ల వలన చిన్న పిల్లలు,విద్యార్థుల చదువుకు,వృద్ధులు ఆరోగ్యనికి ఇబ్బంది కలుగుతుంది అని ప్రజలు శాంతి యుత వాతావరణం లో భక్తి శ్రద్ధలతో వినాయక చవితి జరుపుకోవాలని అన్నారు.

# తెలంగాణలో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు డిమాండ్

తమ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల పాలనలో ఐటీ,ఫార్మా, వైద్యారోగ్య రంగాలలో గొప్పగా ఎదిగిన తెలంగాణలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం) ఏర్పాటు చేయాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఐఐఎం సవరణ -2025 బిల్లును బుధవారం రాజ్యసభలో మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా జరిగిన చర్చలో ఎంపీ రవిచంద్ర పాల్గొని మాట్లాడుతూ, అస్సాంలోని గౌహతిలో 550 కోట్లతో ఐఐఎం నెలకొల్పాలనే బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందన్నారు.దేశ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ తెలంగాణలోని 33 జిల్లాలలో మెడికల్,నర్సింగ్ కాలేజీలు,పెద్ద సంఖ్యలో గురుకుల పాఠశాలలు నెలకొల్పి ఉన్నత విద్యను అన్ని వర్గాల వారికి అందుబాటులోకి తెచ్చారన్నారు.హైదరాబాద్ ఐటీ,ఫార్మా,లైఫ్ సైన్సెస్ రంగాలలో గొప్పగా అభివృద్ధి చెంది ప్రపంచ పటంలో సుస్థిర స్థానం సంపాదించుకున్నదని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఐటీ, మునిసిపల్ శాఖల మంత్రిగా పనిచేసిన కే.టీ.రామారావు అవిరళ కృషితో తెలంగాణకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెద్ద ఎత్తున తరలివచ్చాయన్నారు.

తెలంగాణ నుంచి 2023%-%24లో 2లక్షల70వేల




కోట్ల రూపాయల ఐటీ ఉత్పత్తులను ఎగుమతి చేయడం జరిగిందని ఎంపీ వద్దిరాజు తెలిపారు. ఈ రంగంలో సుమారు 10 లక్షల మంది ఉద్యోగాలు చేస్తున్నారని, ఈ ఏడాది 3 లక్షల కోట్ల రూపాయల ఐటీ ఉత్పత్తులు హైదరాబాద్ నుంచి ఎగుమతి కానున్నాయని అంచనా ఉందన్నారు.

లైఫ్ సైన్సెస్ రంగంలో కూడా తెలంగాణ బాగా పురోగతిలో ఉందని, ప్రపంచానికి అవసరమయ్యే ఫార్మా ఉత్పత్తులలో సింహభాగం ఇక్కడ నుంచే ఎగుమతి అవుతున్నాయని "వ్యాక్సిన్స్ రాజధాని" గా హైదరాబాద్ గౌరవించబడుతున్నదని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఇక్కడ ప్రతి ఏడాది 11 బిలియన్ డోసుల వ్యాక్సిన్లు ఉత్పత్తి అవుతున్నాయని,ఇదిదేశ వ్యాక్సిన్ సరఫరాలో 65% కాగా,140కి పైగా దేశాలకు ఎగుమతి అవుతున్నాయని చెప్పారు. ఫార్మా,లైఫ్ సైన్సెస్ రంగానికి హైదరాబాద్ సమీపాన ఉన్న జీనోమ్ వ్యాలీ,ఐటీ రంగానికి హైటెక్ సిటీ,స్టార్టప్ లకు టి-హబ్,వి.హబ్ వంటివి కేంద్రాలుగా పేరుగడించాయని ఎంపీ రవిచంద్ర తెలిపారు.

తెలంగాణ 2023-24లో రాష్ట్ర స్థూల ఉత్పతి (GSDP) 15 లక్షల 20వేల కోట్లు కాగా, వృద్ధిరేటు 7.4%, జాతీయ సగటు కంటే కూడా ఇది ఎల్లప్పుడూ ఎక్కువనేనని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఐటీ,ఫార్మా, లైఫ్ సైన్సెస్, వైద్యారోగ్య రంగాలలో అభివృద్ధి చెందడమే కాక శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, హైదరాబాద్ వాతావరణం కూడా నివాసయోగ్యమైనదని వివరించారు. వీటన్నింటి దృష్ట్యా ఐఐఎం ఏర్పాటుకు హైదరాబాద్ అన్ని విధాలా అనువైనదని ఎంపీ వద్దిరాజు చెప్పారు.తెలంగాణలో ఐఐఎం నెలకొల్పేందుకు వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎంపీ రవిచంద్ర ప్రధాని నరేంద్రమోడీ,మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లను కోరుతూ ఈ బిల్లు కు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని చెప్పారు.

## గంజి వాగు బ్రిడ్జి నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి




వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 20: బోయినపల్లి వేములవాడ ప్రధాన రహదారిలో ఉన్న గంజి వాగు బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. బోయినపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారం లో ఉండి గంజి వాగు వద్ద బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేయక పోవడం బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యనికి నిదర్శనం, తెలంగాణ రాష్ట్రంలో 6 గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలలు అవుతున్న ఇప్పటివరకు గంజి వాగు వద్ద బ్రిడ్జి నిర్మాణం చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనం, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వెళ్లాలంటే ఈ దారి గుండానే భక్తులు వెళ్లాలి, వర్షాకాలం వచ్చిన ప్రతిసారి ఈ రహదారి గుండా వెళ్లాలంటే వెళ్లలేని పరిస్థితి, భక్తుల, ప్రజల ఇబ్బందులను గుర్తించి ఇప్పటికైనా బ్రిడ్జి తొందరగా పూర్తి చేయాలనీ అంతేకాకుండా బోయిన్ పెల్లి మండలం లో ఉన్న లో లెవల్ వంతెనలను ఐ లెవెల్ వంతెనలుగా ఏర్పాటు చేయాలని, గంజి వాగు బ్రిడ్జిని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గారు సందీప్ కుమార్ ఝా, చొప్పదండి శాసనసభ్యులు మేడిపెల్లి సత్యం వచ్చి చూసి తొందరగా బ్రిడ్జి పూర్తి చేస్తామని చెప్పి నెల రోజులు దాటినా ఇప్పటివరకు కూడా బ్రిడ్జి పనులు పూర్తి కాలేదు అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, రాజురి కిరణ్ లు పాల్గొన్నారు.




## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 20: భారత దేశ 6 వ ప్రధాని రాజనీతిజ్ఞుడు అతి చిన్న వయసులోనే దేశానికి ప్రధాని అయిన ఏకైక వ్యక్తి పైలట్ భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 81 వ జయంతి సందర్భంగా బొయిని పల్లి మండలం తడగొండ గ్రామం లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీఆద్వర్యం లో పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్. జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూసరవీందర్. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొడగాని వెంకటేష్ సెస్ డైరెక్టర్ కొట్టేపల్లిసుధాకర్. మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్. మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నిమ్మ వినోద్ రెడ్డి. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి బాబు. గుడి శేఖర్ రెడ్డి మెరుపుల మహేష్. జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎనుగుల కనకయ్య జంగం అంజయ్య. తాజా మాజీ సర్పంచులు కోరేపు. నరేష్ వంగపల్లి సత్యనారాయణరెడ్డి. తాజామాజీ ఎంపీటీసీ సభ్యులు ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్. మండల కాంగ్రెస్ నాయకులు. నాగుల వంశీ. మమ్మద్ హుస్సేన్. పిట్టల రమేష్. ఎండి నజీర్. గ్రామ శాఖ అధ్యక్షులు కేశవరెడ్డి. నాయకులు. మండల నరేష్ . మండల శ్రీనివాస్.కొండ శంకరయ్య దెయ్యాల రాజశేఖర్ చేపూరి లచ్చయ్య. మూదం శ్రీనివాస్. దిలీప్ రెడ్డి .లక్ష్మారెడ్డి. ఎర్ర రవి. వివేక్. తదితరులు పాల్గొన్నారు.





## హుజురాబాద్‌లో బిజెపి పార్టీకి భారీ షాక్

### కెసిఆర్,కౌశిక్ రెడ్డి నాయకత్వంలో బి జె పి ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీ లో చేరిక

### ఈటెల రాజేందర్ ముఖ్య అనుచరులు కౌశిక్ రెడ్డి అద్వర్యం లో బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిక

హుజురాబాద్ ఆగస్టు 20 (వాయిస్ టుడే): హుజురాబాద్ రాజకీయాల్లో మరో మలుపు నమోదైంది. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యం లో ప్రజా సేవ పట్ల ఆయన చూపుతున్న ప్రేమ మరియు బి ఆర్ ఎస్ పార్టీ నే తెలంగాణకు శ్రీరామ రక్షా కెసిఆర్ మళ్ళీ తెలంగాణకు ముఖ్యమంత్రి కావలి అని పలువురు ముఖ్యనేతలు బి జె పి పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు: ౹అనుమల్ల శామ్‌సుందర్ రెడ్డి (సింగిల్ విండో చైర్మన్ జూపాక ) కట్కూరి మల్లా రెడ్డి(వార్త మల్ల రెడ్డి )౹కట్కూరి కోమల్ రెడ్డి ఉప సర్పంచ్ అనుమల్ల రాజి రెడ్డి (సీనియర్ నాయకులు ). ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

భాజపా పార్టీ ప్రజల కోసం ఏం చేయలేకపోయింది. హుజురాబాద్ అభివృద్ధి కేవలం కౌశిక్ రెడ్డి నాయకత్వంలోనే సాధ్యం అని, ప్రజా సంక్షేమం పట్ల ఆయన చూపుతున్న నాయకత్వం మాకు ఎంతో నమ్మకం కలిగించింది అని, అందుకే మేమంతా ఏకగ్రీవంగా బిఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నాం అన్నారు. రేపు జరిగే అన్ని స్థానిక సంస్థల ఎన్నికలో హుజురాబాద్ లో గెలిపించుకుంటాం, పార్టీ కోసం కష్టపడి పని చేస్తాం అని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. హుజురాబాద్ ప్రజల కోసం నా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిన నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతూ అందరం కలిసి స్థానిక సంస్థలో హుజురాబాద్ లో బి ఆర్ ఎస్ జండా ఎగరవేస్తాం అని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ శక్తి మరింతగా పెరిగి, ప్రజా ఆశయాలు నెరవేరే దిశలో ముందుకు సాగుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, మాజీ ఎంపీపీ సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులూ శాంతన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మినరల్ వాటర్ ప్లాంట్‌ల ఆకస్మిక తనిఖీ

### పలు ప్లాంట్ లను సీజ్ చేసిన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

జమ్మికుంట ఆగస్టు 20 (వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వాటర్ ప్లాంట్ల యజమానులు నియమ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ హెచ్చరించారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని పలు వాటర్ ప్లాంట్ లను ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ తనిఖీ లలో భాగంగా సువర్ణ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న వాటర్ ప్లాంట్ లో చెత్తా, చెదారం, అపరిశుభ్రత దర్శనం ఇవ్వడంతో ఆగ్రహం వ్యక్తం చేసి వాటర్ ప్లాంట్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి శుభ్రం చేయాల్సిన వాటర్ క్యాన్లను శుభ్రం చేయడం లేదని, ప్రజలకు సురక్షితమైన వాటర్ సప్లై చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు అతి ముఖ్యమైన మంచి నీటిని అందించే ప్లాంట్ల యజమానులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకుని ప్లాంట్ లు నడుపుకోవాలని, ప్రజల ప్రాణాలతో చెలగాటాలు ఆడకూడదు అని హెచ్చరించారు. ఈ తనిఖీ లలో కమిషనర్ వెంట మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ జీవితం యువతకు ఆదర్శనీయం

## కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్




రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని గాంధీ చౌరస్తాలో రాజవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు కేకు కట్ చేసి తినిపించుకున్నారు. రాయికల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేంధర్ గౌడ్ మాట్లాడుతు రాజీవ్ గాంధీ 1944 ఆగస్టు 20న న్యూఢిల్లీలో జన్మించారని , ఢిల్లీలోని డోన్ బాస్కో స్కూల్ లో చదువుకుని ఉన్నత చదువులకు అతను లండన్ లోని ఇంపీరియల్ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో మెకానికల్ ఇంజనీరింగ్ చదువుకున్నారు 1968లో, సోనియా గాంధీని వివాహం చేసుకున్నాడు, వారికి ఇద్దరు పిల్లలు, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా జన్మించారు

ఆయనకు రాజకీయాలపై ఆసక్తి లేదు. అతను విమాన పైలట్‌గా పనిచేసేవారు. కానీ 1980లో తన తమ్ముడు సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలో అకాల మరణం తర్వాత, రాజీవ్ గాంధీ తన తల్లి శ్రీమతి ఇందిరా గాంధీకి మద్దతుగా 1981లో రాజకీయాల్లోకి ప్రవేశించాడు. పిదప, 1983లో, అతను ఉత్తరప్రదేశ్ నుండి అమేథీ లోక్‌సభ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యాడు. 1984 అక్టోబరు 31న ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ఆమె అంగరక్షకులచే హత్యకు గురయ్యారు. అప్పుడు 1984లో రాజీవ్ గాంధీ భారత ప్రధానమంత్రి పదవిని చేపట్టాడు. తదుపరి జనరల్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధించి ప్రధానమంత్రిగా కొనసాగాడు. 1985లో ముంబైలో జరిగిన ఏఐసీసీ సర్వసభ్య సమావేశంలో రాజీవ్ గాంధీ సందేశ్ యాత్రను ప్రకటించాడు. అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ దీనిని దేశవ్యాప్తంగా నడిపింది. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలు (%ూజజ%), పార్టీ నాయకులు కలిసి ముంబై, కాశ్మీర్, కన్యాకుమారి, ఈశాన్య ప్రాంతాల నుండి నాలుగు పర్యటనలు చేశారు. మూడు నెలలకు పైగా సాగిన ఈ యాత్ర ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో ముగిసింది.రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించింది. కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారు. దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం ఘనత అతనికే చెందుతుంది. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించాడు. శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశాడు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారని అయన తెలిపారు

ఈ కార్యక్రమంలో కొయ్యడి మహిపాల్ రెడ్డి బాపురావు నర్సయ్య తలారి రాజేష్ మండ రామేష్ వాసం దిలీప్ ,తాటిపాముల రవి ,రాజు రావు కొత్తపల్లి గోపాల్ రవిగౌడ్ సుదవేని మురళి హనుమాన్ టెంపుల్ చైర్మన్ దాసరి రవిందర్ ,బొమ్మకంటి నవీన్, ఎనుగంటి రవి బత్తిని చిన్నభూమయ్య ,మినుగు అంజయ్య యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షాకీర్ జిల్లా అధ్యక్షులు రాకేష్ నాయక్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి ,ఉపాధ్యక్షులు జక్కుల సాగర్,సంతోష్, బాపురావు రాజీవ్ రాజేష్ ,సాయి ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దొరయ్ స్వామి మెమోరియల్ రెడ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 20 : కొత్తగూడెం అంబేద్కర్ ఐ.టి.ఐ వెలన్ కుమార్ కరెస్పాండెంట్ ఆధ్వర్యంలోమొదటి బహుమతి 25000 క్యాష్ంట్రోఫీ, రెండో బహుమతి 15000ంట్రోఫీ కొత్తగూడెం రామవరం సాధన గ్రౌండ్ నందు 21వ తారీకు నుండి దొరై స్వామి మెమోరియల్ రెడ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను కొత్తగూడెం అంబేద్కర్ ఐటిఐ వేలన్ కుమార్ కరస్పాండెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు అప్పి (చమన్ బస్తి) బుధవారం ప్రకటన ద్వారా తెలిపారు. ఈ రెడ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రతిరోజు 4,5 మ్యాచ్ లు నిర్వహించబడును, ప్రతి ప్లేయర్ తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకుని రాగలరు. ఒక ప్లేయర్ ఒక టీం లో మాత్రమే ఆడాలి. ప్రతి మ్యాచ్కు మాన్ అఫ్ ది మ్యాచ్ ఇవ్వబడును. టోర్నమెంట్ విజేతలకు మొదటి బహుమతిగా రూ 25000/లుంట్రోఫీ, రెండో బహుమతిగా రూ 15000/లుంట్రోఫీ, మూడో బహుమతి ట్రోఫీ ఇవ్వబడును. సకాలంలో టీం లు గ్రౌండ్ కు చేరుకోవాల్సిందిగా కోరుచున్నాను. తుది నిర్ణయం ఎంపైర్ మేనేజ్మెంట్ వారిదే.ఎవరికైనా సందేహాలు ఉన్నచో నిర్వాహకులు అప్పి 9573331515, నరేష్ 8309664404, 8919240311, వారిని సంప్రదించగలరు.




## హిందీ విభాగంలో 'డాక్టరేట్(పి.హెచ్.డి)'ను సాధించిన బి. విజయలక్ష్మి

రాయికల్ ( వాయిస్ టుడే): రాయికల్ పట్టణానికి చెందిన పబ్బోజీ విజయలక్ష్మి మంగళవారం నాడు హైదరాబాదులోని ఠాగూర్ ఆడిటోరియంలో తెలంగాణరాష్ట్రఉస్మానియావిశ్వవిద్యాలయం "84"వ స్నాతకోత్సవ సభా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ,ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణుల చేతుల మీదుగా డాక్టరేట్ (పి.హెచ్. డి) పట్టాను అందుకున్నారు. ప్రొఫెసర్ చంద్రముఖి పర్యవేక్షణలో 'ఎక్కి సవి సదికే మహిళ ఉపన్యాస్కా రొంకే ఉపన్యాసో మే నారీవాది చేతన అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయ అధికారులు విజయలక్ష్మికి పి హెచ్ డి పట్టాను ప్రధానం చేశారు విజయలక్ష్మి 18 సం:లు కాంట్రాక్టు లెక్చరర్ గా పనిచేసినారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ పి హెచ్ డి పట్టానందుకోవడం చాలా సంతోషంగా గర్వంగా ఉందని, కృషి ఉంటే దేనినైనా సాధించవచ్చుని, నాకు సహకరించిన విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ చంద్రముఖర్జీ, విభాగం హెడ్ మాయాదేవి, బి.ఓ.ఎస్ చైర్పర్సన్ సంగీతవ్యాస్ హిందీ పరిశోధన విభాగానికి కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నానని తెలిపారు. కుటుంబ సభ్యులు భర్త ప్రసాద్ పిల్లలుసూర్య ప్రణవ్, శ్రీహర్షిని విశ్వవిద్యాలయ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. హిందీ పరిశోధన విభాగంలో డాక్టరేట్ (పి.హెచ్. డి) సాధించిన విజయలక్ష్మిని బంధువులు అభినందించారు.

## రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు కృషి

### - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు-20 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణం లో స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి దేశ అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ అనుసరించిన బాటలో పయనించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందుండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి పురస్కరించుకొని నెహ్రూ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూల మాలలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని దేశంలో ప్రవేశపెట్టి ఎంతో మంది యువతకు ఉపాధి కల్పన, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర వహించారన్నారు. అలాగే గ్రామపంచాయతీలకు నేరుగా కేంద్రం నుండి నిధులను పంపిణీ చేసి గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, రాజీవ్ గాంధీ యువతకు ఐకాన్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను పునికి పుచ్చుకున్న రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ముందున్న కర్తవ్యం అని అన్నారు. ఇందుకోసం యువత, కార్యకర్తలు సంసిద్ధులు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి దామోదర్ రావు, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, సాయిరి మహేందర్, పన్నాల రాములు, బిరుదు కృష్ణ, అమిరిశెట్టి రాజలింగం, తిరుమల రావు, రఫీక్, ఫయాం, వేగోళం శంకర్ తదితరులు పాల్గొన్నారు..



## దుమ్ముగూడె తూరుబాక వద్ద రోడ్డు డైవర్షన్ పాయింట్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎస్పీ

### జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలి కలెక్టర్ జితేష్ వి.పాటిల్

### అత్యవసరమైతే వెంటనే 100 కు ఫోన్ చేయండి ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 20: ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నది.కావున గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా అధికార యంత్రాంగం ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు.ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ జిల్లా పోలీస్ శాఖ లోతట్టు ప్రాంత ప్రజలకు అండగా ఉంటుందని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్పీ దుమ్ముగూడెం మండలం తూరుబాక వద్ద రహదారిపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జ్ పాయింట్ ను తనిఖీ చేసి,ఒకవేళ గోదావరి ఉధృతి మరింతగా పెరిగినట్లయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం భద్రాచలం వద్ద కరకట్టపై నుండి గోదావరి నది వరద ఉధృతిని పరిశీలించారు.భద్రాచలం పట్టణవాసులతో పాటు పరిసర లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని,అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలివెళ్లే విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు.అక్కడ విధులలో ఉన్న ఎన్ డి ఆర్ ఎఫ్ డి డి ఆర్ ఎఫ్ బృందాల అధికారులకు కూడా పలు సూచనలను చేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## సుల్తానాబాద్ మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్

### కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాల తనిఖీ

### రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా ఆగస్టు-20 వాయిస్ టుడే: సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.

బుధవారం మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి ఆవరణ చుట్టు విద్యుత్ దీపాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు.పన్నెండు లక్షల యాభై వేల రూపాయల నిధులతో నూతనంగా కొనుగోలు చేసిన అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఎన్.ఎస్.టి యంత్రాలను కలెక్టర్ ప్రారంభించారు.అనంతరం సుల్తానాబాద్ మండలంలో ప్రాథమిక ఆరోగ్య సహకార సంఘం గోడౌన్ ను, ఎరువుల షాప్ తనిఖీ చేశారు.ఎరువుల విక్రయం వివరాల రిజిస్టర్ పక్కాగా మెయింటైన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని ఎక్కడ కొరత లేదని, పంట విస్తీర్ణం ఆధారంగా యూరియా రైతులకు అమ్మాలని, ప్రస్తుత అవసరాలకే కొనుగోలు చేయాలని అనవసరంగా యూరియా నిల్వ చేయవద్దని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సుల్తానాబాద్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమా దేవి, మున్సిపల్ కమిషనర్ రమేష్, మండల వ్యవసాయ అధికారి నాగార్జున, ప్రాథమిక సహకార సంఘం సీఈఓ బూర్గు సంతోష్, శ్యామ్,ఆఫీస్ సిబ్బందిసంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా అడిషనల్ కలెక్టర్

హుజురాబాద్ ఆగస్టు 20 (వాయిస్ టుడే): హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే పరిశీలన నిమిత్తం వచ్చి, కళాశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న మైనర్ రిపేర్ వర్క్ లకు చెందిన పనులను పరిశీలించడం జరిగింది. కళాశాల విద్యార్థులకు సమావేశ మందిరము మరియు ఇతరత్రా పనులు గ్రిల్స్, మెట్లు, ఫ్యాన్లు, కరెంటు నకు సంబంధించినవి వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి ఆంజనేయరావు వివరించడం జరిగింది. విద్యార్థులకు మీటింగ్ హాల్ లేనందున ఆడిటోరియం ఆవశ్యకత వివరించారు. అనంతరం కళాశాల విద్యార్థిని విద్యార్థులకు స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో ఐడి కార్డ్స్ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చి పాఠాలు నేర్చుకొని ఉత్తీర్ణత శాతం పెంచాలని సూచించారు. కళాశాల ఆవరణలో మున్సిపల్ కమిషనర్ శ్రీ సమ్మయ్య ఆధ్వర్యంలో పిచ్చి మొక్కలను, చెత్తా చెదారము లను తొలగించి సుమారు 250 మొక్కలు నాటడం జరిగింది. అడిషనల్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ ని శాలువాతో కళాశాల ప్రిన్సిపాల్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆంజనేయరావు, లెక్చరర్లు సుగుణ, ప్రసాద్, తులసీదాస్, వాసుదేవరావు, మురళీమోహన్, విజేందర్ రెడ్డి, మల్లారెడ్డి, సుహాసిని, లైబ్రేరియన్ రాజేశం, వెంకటరమణ, రాజేందర్, రహీముద్దీన్ పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

ఇల్లందకుంట ఆగస్టు 20 (వాయిస్ టుడే): ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 81వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఆధునికత ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి గొప్ప మార్గాన్ని చూపారని కొనియాడారు. సైన్స్ ని ప్రోత్సహించి, టెలీకాం రంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చారు. శాంతి, ప్రజాస్వామ్య విలువలకు తన జీవితాన్ని అంకితం చేశారు.

ఈ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని, యువతకు అవకాశాలు కల్పించి దేశ ప్రగతికి పాటుపడాలని సంకల్పించారు. ఓటు హక్కు 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు గొప్ప అవకాశాన్ని కల్పించారని అన్నారు. రాజీవ్ గాంధీ పంజాబ్ ఒప్పందం, ఇండియా మరియు శ్రీలంక ఒప్పందం వంటి శాంతి నిర్ణయాలతో ప్రపంచ మన్ననలు పొందారు అన్నారు. ఈ కార్యక్రమలో ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, కనుమల్ల సంపత్, వంగ రామకృష్ణ, గొడిశాల పరమేశ్వర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, గంగారం మహేష్, పెద్ది శివకుమార్, గొడుగు మానస, మీసా రాజయ్య, భోగం సాయిరాం, తోడేటి కిషన్, బండి మల్లయ్య, మర్రి వీరారెడ్డి, గోరుకుంట్ల స్వామి, బైరెడ్డి కొండారెడ్డి, గడ్డి శ్రీనివాస్, మోతే మహేందర్, మంకు ఐలయ్య, గొట్టే రాజశేఖర్, తాడెం దిలీప్ దంసాని తిరుపతి రావుల రాజబాబు, దార నరేష్, రేణిగుంట రవీందర్, రావుల మోహన్ రెడ్డి, ఉప్పుల మల్లారెడ్డి, ఉప్పుల శ్రీనివాసరెడ్డి, శాతాల మధు, మారేపల్లి వంశీ, జక్కు కుమారస్వామి, ఆకనపల్లి వెంకటేష్ , గుండార కిరణ్, పైడిపల్లి దేవేందర్, ఎండి అజ్గర్ పాషా, దాసరి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## భీమవరం సూర్యాపేట రోడ్డు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

### మొల్కపట్నం మాజీ ఎంపీటీసీ రెముడాల పరుశురాములు

మిర్యాలగూడ ఆగస్టు 19 (వాయిస్ టుడే ప్రతినిధి ): దేవుడు అనుగ్రహించిన పూజారి కనికరించినట్లు భీమవరం సూర్యాపేట రోడ్డు పరిస్థితి ఉందని మొల్కపట్నం మాజీ ఎంపీటీసీ రెముడాల పరుశురాములు అన్నారు. భీమారం సూర్యాపేట రోడ్డుకు నిధులు మంజూరై 10 సంవత్సరాలైనా ఇంతవరకు రోడ్డు అసంపూర్తిగా ఉందని తక్షణమే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని రోడ్డు పూర్తి చేసేలా చూడాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్,ఎమ్మెల్యే లకు ఆయన బుధవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ నిరంతరం వాహనాలు తిరిగి మార్గాన్ని అధికారులు మరియు గత పాలకులు పట్టించుకునే పాపాన పోవట్లేదు అని రోడ్డు అసంపూర్తిగా ఉన్న కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆక్సిడెంట్లకు దారితీస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు.

## గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి: ఎస్సై రమణారెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 20: లక్ష్మీదేవిపల్లి/కొత్తగూడెం గణేష్ మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు ఆన్ లైన్ లో అనుమతి తీసుకోవాలని లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి సూచించారు. గణేష్ విగ్రహం ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ వెబ్‌సైట్ లో పూర్తి వివరాలను నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అదే విధంగా విద్యుత్ శాఖ అనుమతితో మండపాల నిర్వాహకుల ఫోన్ నెంబర్లతో ఫ్లెక్సీ ఏర్పాటు, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదన్నారు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్‌లను వినియోగించాలన్నారు. గణేష్ దర్శనాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని సూచించారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 21 ఆగస్టు 2025

## జాతీయ బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం

### జాతీయ బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మల్యాల సంజీవ్



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు 20 వాయిస్ టుడే: జాతీయ బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి కలక్టరేట్ ముట్టడించారు. అనంతరం కలెక్టర్ కోయ శ్రీహర్ష కు వినతి పత్రం అందించి తమ డిమాండ్ లు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ ఫీజు బకాయిలు చెల్లించాలి, ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి, విద్యాశాఖ మంత్రిని నియమించాలి, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలను నిర్మించాలి, దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి గురుకులాల్లో సీటు కేటాయించాలని, నూట పంతొమ్మిది గురుకులాలను మంజూరు చేయాలి. దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి విదేశీ విద్య స్కీంను అమలు చేయాలి అని, ఇట్టి విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి డిమాండ్లను సత్వరంగా పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ విద్యార్థి సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మల్యాల సంజీవ్ గౌడ్, బాలసాని లెనిన్,శిలారపు మహేష్ ,కళావేనా మహేష్ ఈరవేనా రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..



## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

హుజూర్ నగర్ ఆగస్టు 20 (వాయిస్ టుడే ప్రతినిధి): వాసవి క్లబ్ %ఛ% వాసవి వనిత క్లబ్ లెజెండ్ హుజూర్ నగర్ వారి ఆధ్వర్యంలో పెండేల ఉమాదేవి నాగరాజు ల పెద్ద కుమారుడు నాగ ప్రేమ్ సాయి జన్మదినం సందర్భంగా హుజూర్ నగర్ ఏరియా హాస్పిటల్ లో 200 మంది పేషెంట్లకు అన్నదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్ డాక్టర్ రవికుమార్ వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీరాణి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి తిప్పిరిశెట్టి ప్రవళిక హరీష్ రామనరేష్ బూరుగు శ్రీనివాసరావు ఉప్పలంచు సతీష్ గుడిపాటి ప్రవీణ కాలంగి చిన నరసింహారావు దోర్నాల దయాకర్ వరగాని శ్రీనివాసరావు ధూళిపాల శ్రీనివాసరావు అత్తులూరి నరసింహారావు కనమర్లపూడి ఆదినారాయణ చిలం చెర్ల గీత ఆనంద్ చేపూరి పావని కామిశెట్టి స్రవంతి పబ్బతి స్రవంతి తదితరులు పాల్గొన్నారు

## క్రీడా పాఠశాల ప్రవేశ పరీక్షలో పలువురు విద్యార్థుల ప్రతిభ



హుజూర్ నగర్ ఆగస్టు 20 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడా పాఠశాల ప్రవేశ పరీక్షలో భాగంగా హకీంపేట్, కరీంనగర్, అదిలాబాద్ నాలుగో తరగతి ప్రవేశానికి విద్యార్థిని, విద్యార్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి ఎంపిక విధానంలో భాగంగా నిర్వహించిన అర్హత పరీక్షలలో హుజూర్ నగర్ పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మొత్తం 320 మంది విద్యార్థులు ఈ పరీక్షలలో పోటీ పడగా సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ తిలక్ నగర్ మరియు సుందరయ్య నగర్ కి చెందిన విద్యార్థులు మొదటి దశలోనే అర్హత పొందడం జరిగింది. రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలలో విజయం సాధించిన కోలపూడి శ్రీమాన్, పంగ శ్యామ్ కుమార్, కోలపూడి తమన్‌లు పలువురు విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలిచారు. వీరిని పలువురు పట్టణ ప్రజలు అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలో హుజూర్ నగర్ పట్టణాన్ని మొదటి స్థానంలో నిలిపి వారి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు దగ్గుపాటి బాబురావు ఆధ్వర్యంలో విద్యార్థులను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో. శిలం శ్రీను ,నాగమణి,దంపతులు ,కోలపూడి చంటి శ్రీనాథ్ సుజాత పంగ నరసింహారావు రమాదేవి,కొల్లపూడి శ్యామ్ నాగవేణి పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



హుజూర్ నగర్ ఆగస్టు 20 (వాయిస్ టుడే ప్రతినిధి): ఐటీ రంగంలో సంస్కరణలకు ఆద్యుడు దివంగత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ అని హుజూర్ నగర్ నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు షైక్ సైదా మరియు కాంగ్రెస్ పార్టీ 19 వార్డ్ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ గౌడ్ అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా బుధవారం షైక్ సైదా స్థానిక నాయకులతో కలిసి మెయిన్ రోడ్ లొ గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా సైదా మాట్లాడుతూ ఐటీ రంగంతోపాటు పాలనలోను సామాన్యుడి అభివృద్ధి లక్ష్యంగా సంస్కరణలు చేపట్టిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని నేటి యువత ఆయన బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, నాయకులు, మైనారిటీ నాయకులు, %ంఙ% సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు సేవ్ దళ్ నాయకులు , కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ ప్రాజెక్టు దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం**
**ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 4,85,877 లక్షల క్యూసెక్కుల నీరు కొనసాగుతుంది**
**26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగకు విడుదల**



నాగార్జునసాగర్ ఆగస్టు 20 : నాగార్జునసాగర్ ప్రాజెక్టు దిగువ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు ప్రాజెక్ట్ అధికారులు వరద హెచ్చరికలు జారీ చేశారు,శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు బుధవారం సాయంత్రానికి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతుండడంతో,ప్రాజెక్ట్ అధికారులు అప్రమత్తమయ్యారు,ఈ సందర్భంగా దిగువ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు,మరియు మత్స్యకారు లకు,హెచ్చరికలు జారీ చేశారు,ప్రాజెక్టు దిగువ ప్రాంతాలలో చేపల వేట చేస్తున్న మత్స్యకారులు,మరియు గ్రామస్తులు, స్థానిక ప్రజలు కృష్ణా నదిలో చేపల వేట,స్థానాలు చేయడం,వంటివి పూర్తిగా నిషేధిస్తున్నట్లు వెల్లడించారు,ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలతో నీటి ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో,ప్రాజెక్టు నీటిమట్టం గణనీయంగా పెరుగుతుంది ఈ నేపథ్యంలో,ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 4,85,877 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది.

### నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటి సమాచారం

నాగార్జునసాగర్ ప్రాజెక్టు భారీగా నీరు వస్తున్న నేపథ్యంలో ప్రాజెక్టు 26 ప్రధాన రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు,ప్రస్తుతం ప్రాజెక్టు ఇన్ ఫ్లో 4,85877, లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా ప్రాజెక్టు నుంచి దిగువకు,4,74,161లక్షల క్యూసెక్కుల నీరు

విడుదలవుతుంది,ప్రాజెక్టు రేడియల్ 26 క్రస్ట్ గేట్ల ద్వారా,4,28,834 క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది,ఈ నేపథ్యంలో,20 గేట్లు 13 అడుగులు,6 గేట్లు10 అడుగుల,మేర నీటి విడుదల కొనసాగుతుంది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు, కాగా ప్రస్తుత నీటిమట్టం583.70, అడుగులుగా ఉంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 293.6854,టీఎంసీల నీరు నిల్వ ఉంది.సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 8,023, క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 6,022,క్యూసెక్కుల నీరు కొనసాగుతుంది, ప్రాజెక్టు ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28,582,క్యూసెక్కులు,ఎస్-ఎల్‌బీసీ ద్వారా 2,400,వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కులు,ప్రాజెక్టు నుంచి పూర్తిగా దిగవ విడుదలయ్యే నీళ్లు 4,74161లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది,ఈ నేపథ్యంలో అధికారులు,అప్రమత్తమై దిగువ ప్రాంతాల వారికి,హెచ్చరికలు జారీ చేశారు.



## విద్యార్థులు సమాజ విలువలు పెంపొందించుకోవాలి

హుజూర్ నగర్ ఆగస్టు 20 ( వాయిస్ టుడే ప్రతినిధి)బీ హుజూర్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశా నందు హరిత ఫౌండేషన్ మై వాయిస్ వారిచే ఏర్పాటు చేయబడిన మండల స్థాయి డిబేటింగ్ పోటీలు మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి పి లావణ్య , హరిత ఫౌండేషన్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ కేశవరెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సమాజ విలువలు కూడా పెంపొందించుకోవాలని అదేవిధంగా అత్యున్నత లక్ష్యం ఎంచుకొని చదువులో బాగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ పోటీల్లో జెడ్‌పిహెచ్‌ఎస్ లింగగిరి విద్యార్థి యేశ్వంత్ ప్రథమ బహుమతి, జెడ్‌పిహెచ్‌ఎస్ గర్ల్స్ హైస్కూల్ హుజూర్నగర్ విద్యార్థిని జి. మౌనిక ద్వితీయ బహుమతి, జెడ్‌పిహెచ్‌ఎస్ కరకాయలగూడెం విద్యార్థిని యేశ్వేత తృతీయ బహుమతి గెలుచుకున్నారు. వారిని మరియు వివిధ పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థులను మేమేంటోలతో మరియు పుస్తకాలతో సన్మానించారు. ఈ సందర్భంగా హరిత ఫౌండేషన్ వారు బెస్ట్ టీచర్ గా గుర్తించిన ఆర్. అన్వేష్ స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హుజూర్నగర్ వారిని కూడా శాలువా మెమెంటో తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హరిత ఫౌండేషన్ కు సంబంధించిన ప్రతినిధులు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు సీఆర్పీలు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1 జరిగే మహా ధర్నాను విజయవంతం చేయండి

### పి ఆర్ టి యు టి ఎస్ అధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 19 : సిపిఎస్ రద్దుకై సెప్టెంబర్ 1 రోజున హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నాను ఉపాధ్యాయులందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ అధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.బోయినపల్లి మండలంలోని అన్ని పాఠశాలలు సందర్శించి సభ్యత్వ నమోదు చేసారు. ఈ కార్యక్రమంలో PRTU TS రాష్ట్ర అసోసియేటివ్ అధ్యక్షులు ఆనందరావు ,ప్రసాద్ ,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రఘునాథ్ ,అనిల్ రావు ,మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ ,మండల వైస్ ప్రెసిడెంట్ మధుకర్ ,మండల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ ,రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఎన్మన్ గండ్లలో ఘనంగా చౌడమ్మ, పోచమ్మ బోనాలు



వాయిస్ టుడే/ మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 20 (జడ్చర్ల )నవాబు పేట్ మండలం పరిధిలో యన్మన్ గండ్ల గ్రామంలో ఘనంగా చౌడమ్మ , పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు బోనాల కార్యక్రమంలో ఎడ్ల బండ్లు గుడి ఆవరణంలో తిరిగాయి ఈ కార్యక్రమం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన జరిగింది. గ్రామ పెద్దలు రామచంద్రయ్య, శేఖర్ రెడ్డి, కన్యమోనీ లక్ష్మణ్, భాస్కర్, జుర్కి వెంకట్ రాములు సత్యనారాయణ గౌడ్, నీల్యానాయక్, మాజీ సర్పంచ్, ఆశన్న, వెంకటయ్య, కార్బన్ వేణు, గ్రామ యువతీ యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హరిత సేనలో 22 మొక్కలు నాటిన మాజీ సర్పంచ్ చిందం రమేష్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 20: గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన వ్యవస్థాపకులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన హరిత సేనలో రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం తడగొండ లో మాజీ సర్పంచ్ చిందం రమేష్ తన జన్మదినం సందర్భంగా మున్నూరు కాపు సంఘం భవనం ఆవరణలో 22 మొక్కలు నాటరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో మున్నూరు కాపు సంఘం భవనం ఆవరణలో 22 మొక్కలు నాటడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని భావితరాలకు భవిష్యత్తును అందించాలని ప్రయత్నం చేస్తున్న మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మున్నూరు కాపు అధ్యక్షులు బుర్ర రాజు, ప్రధాన కార్యదర్శి , సింగరి రమేష్ చిచ్చుల భూమయ్య ,పొన్నం తిరుపతి ,గోగురి తిరుపతి,ఎర్ర రవి,చేపూరి మహిపాల్,సింగరి మధు,బొడ్డు రమేష్ ,వంచ వీరారెడ్డి అయిందల లక్ష్మరెడ్డి అక్కనేపల్లి కర్ణాకర్ ,చిందం శ్రీను,చిందం శేషు,శీలం ,తిరుపతి రెడ్డి, చేపూరి గణేష్,చేపూరి సుధాకర్, హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ విజయేందిర భోగి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 20 బీ (జడ్చర్ల )నవబుపేట్ మండలం లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్షలలో 100. శాతం ఫలితాలు సాధించాలి కలెక్టర్ పేర్కొన్నారు. మండల పి.హెచ్.సి.,జడ్.పి.ఉన్నత పాఠశాల తనిఖీ చేశారు కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ వర్షకాలంలో వచ్చే ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,పి.హెచ్.సి.కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు.బుధవారం మండల కేంద్రం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం యన్మన్ గండ్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పి. ఎం.ఏ.వై సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఆరోగ్య ఉప కేంద్రంలో లో గర్భిణీ స్త్రీ గురించి, ఓపీ మందుల లభ్యత, మెడికల్ ఆఫీసర్,వైద్య సిబ్బంది తో అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు మండలంలో డెంగ్యూ కేసులు,ఎన్ని ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.డెంగ్యూ,సీజనల్ వ్యాధులు వర్షాకాలంలో వ్యాపించే అవకాశం ఉందని, గ్రామాల్లో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు . ప్రాథమిక పాఠశాలల సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. పాఠశాలలో బోధన, ప్రణాళికలో ఏదైనా ఇబ్బంది ఉందా, సమస్యలు న్నాయా అని విద్యార్థులకు పరీక్ష లలో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు.గత సంవత్సరం ఎస్.ఎస్.సి లో ఉత్తీర్ణత శాతం,విద్యార్థుల సంఖ్య గురించి తెలుసుకున్నారు సంవత్సరం 86 శాతం ఉత్తీర్ణత సాధించారని, మొత్తం 123 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణ శాతం పెంచాలని,నూరు శాతం ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం యన్మన్ గండ్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పి. ఎం. ఏ.వై సర్వే ఏ విధంగా చేస్తున్నారు ప్రత్యక్షంగా పరిశీలించారు. అప్‌లో ఫోటో క్యాప్చరింగ్ చేయటం,ఫేస్ అప్డేటెడ్ చేయటం లో టెక్నికల్ ఇబ్బందులు గమనించారు.సర్వే గురించి తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శిని సుష్మ భారత్ కి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ జయరాం నాయక్, ఎమ్మార్వో శ్రీనివాస్, మండల, అధికారులు ఉన్నారు.